ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 26, మార్చి 2026 16 పేజీలు





# రామయ్య పెళ్లికి ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలికిన

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో మార్చి 19వ తేదీ నుంచి ప్రారంభమైన వసంతపక్ష ప్రయుక్త శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో బుధవారం దేవస్థానంలోని అర్చక స్వాములు ధ్వజారోహణం క్రతువును నిర్వహించి ముక్కోటి దేవతలందరూ బ్రహ్మోత్సవాలకు రావాల్సిన గరుఢమూర్తి ద్వారా ఆహ్వానం పలికారు. క్రతువులో భాగంగా శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను ఉదయం దేవస్థానం ఆవరణంలోని బేడా మండపానికి భక్తుల జయ జయ ధ్వానాలు, మంగళ వాయిద్యాల నడుమ తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ముందుగా అగ్నిమదనం, అగ్నిప్రతిష్టాపన, మండలారాధన, మూర్తికుంభ స్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.



## శుభవేళ



- నయనానందకరంగా అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణం
- గరుఢప్రసాదం స్వీకరించేందుకు అధిక సంఖ్యలో హాజరైన మహిళా భక్తులు
- నేడు ఎదుర్కోలు ఉత్సవం
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి





ఈ క్రతువులో భాగంగా ఉత్సవమూర్తులను, యాగశాల నుంచి గరుఢపటాన్ని ధ్వజస్థంభం వద్దకు తీసుకుని విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, గరుఢ అష్టోత్తరం, గరుఢ మండలాష్టకాలు నిర్వహించి గరుఢ ప్రసాదాన్ని (ముద్దాన్నం) స్వామి వారి మూలవరులకు నివేదించి, అనంతరం గరుఢ స్వామికి అరగింపు చేశారు. సామూహిక దీక్షాపరులైన వేదపారాయణదారులచే చతుర్వేద పారాయణములు, పురాణ, ఇతిహాస, ప్రబంధ, మూలమంత్ర, మూర్తి మంత్ర, జపములను జపించారు. అనంతరం ఈ ముద్దానాన్ని సంతానం లేని మహిళ

2వ పేజీలో...

# అధికారులే .. ప్రథమ ముద్దాయిలు!

## పాడైన పానియాల నియంత్రణపై సుప్రీం సంచలన తీర్పు





- నిర్లక్ష్యమైనా..అవినీతయినా క్రిమినల్ కేసులు
- కాలంచెల్లిన సంగతి తెలయదనడానికి వీల్లేదు
- నేరం రుజువైతే ఉద్యోగం తీసేస్తారు
- ఆపై జైళ్ళకు వెళ్ళాల్సి ఉంటుంది
- ఉత్పత్తిదారులతో పాటు డీలర్లూ బాద్యులే
- ప్రజల ఫుడ్‌సేఫ్టీని అత్యవసర చర్యగా భావించాలి
- అశ్వారావుపేట ఉదంతంలో నిద్రపోతున్న యంత్రాంగం
- వీళ్ళ ప్రవర్తనపై అనేక అనుమానాలు

2వ పేజీలో...

అశ్వారావుపేట, అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త

కాలం చెల్లిన శీతలపానియ విక్రయాల అవినీతి వీధినపడి రెండు రోజులు దాటిపోతున్నా..ఈ వార్త రాసే సమయానికి (25.03.2026 సాయంత్రం 6.51నిముషాలు) కూడా జిల్లాస్థాయి ఫుడ్‌సేఫ్టీ నియంత్రణ విభాగం నుంచి కనీస స్పందన లేకపోవడంతో వారి నిజాయితీని శంకించే స్థితి ఏర్పడింది.

# అమ్మ ఆజ్ఞ.. అటెండర్ ఆచరణ..!!!




ఇల్లందు, ప్రభాతవార్త: అమ్మకు మించిన దైవం లేదంటారు.. అమ్మ చూపించే ప్రేమానురాగాల ముందు సర్వస్వం చిన్నబోతుందంటారు.. సమాజంలో అమ్మకు మించిన దైవం మరొకటి ఉండదు.. కానీ ఆ అమ్మ అధికారిని అయితే ప్రేమ, అనురాగం, ఆప్యాయత, సేవాగుణం కోల్పోవడం

2వ పేజీలో...

- కాసులతోనే కాగితాలు కదిలేది..?
- విధులు వరంగల్ లో డిప్యూటేషన్ పై ఇల్లందులో
- ఆ కార్యాలయంలో గతంలో ఏసీబీ చిక్కిన ఓ అటెండర్
- అటెండర్ కి డబ్బులు కొట్టు....
- అమ్మ సంతకం పట్టు
- డిప్యూటేషన్ పైనే ఆ కార్యాలయం (ఉపనిబంధనక) కొనసాగింపు
- అమ్మగారిపై ఉన్నతాధికారుల మమకారం ఏంటో..?

# బందోబస్తుకు రెండు వేల మంది పోలీసులు

- రామనవమి, పట్టాభిషేకం ఉత్సవాలకు గట్టి బందోబస్తు ఏర్పాట్లు
- అందరు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలు



2వ పేజీలో...

# రామయ్య పెళ్లికి ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలికిన శుభవేళ

మొదటి పేజీ తరువాయి..

భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. గరుఢ పటాన్ని ధ్వజారోహణ చేశారు. సంతానం లేని భక్తురాళ్లు ఈ ప్రసాదాన్ని స్వీకరించుట వలన సంతానప్రాప్తి కలుగుతుందని ప్రగాఢ విశ్వాసం. ఈ క్రతువును తిలకించిన భక్తులకు పాప విమోచనం కలిగి మనోభీష్ట సిద్ధి కలుగునని ఆగమ శాస్త్రం సూచిస్తుందని వేదపండితుల ఉవాఛ. అదేవిధంగా సాయంకాలం భేరీపూజ, దేవతాహ్వానం, బలిహరణ వంటి క్రతువులను వైభవంగా నిర్వహించారు. సకల దేవతలను, నదులను, వృక్షాలను కలశంలోకి ఆవాహనం చేసి బ్రహ్మోత్సవాలు ముగిసేంతవరకు ఈ కలశంలో ఉండి ఉత్సవాలను దిగ్విజయం





చేయాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి బంగారుహనుమద్ వాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ భగవత్ భక్తులలో దాస్యభక్తికి నిదర్శనం హనుమంతుడు. వినయం, విజ్ఞత, సంస్కారం, వాగ్దాటి, ప్రభుభక్తి సేవాపరత్వం, మంత్రిత్వం, దౌత్యము మొదలగు సర్వోత్తమ గుణములు కలిగిన వాడు హనుమంతుడు. శ్రీరా ముని కళ్యాణ గుణములను కీర్తించి తాదాత్మ్యమును పొంది సకల లోకాలకు హనుమంతుడు గుణా తీతుడు అయ్యాడు. ఎన్నో విశిష్టతలు కలిగిన హనుమద్ వాహన సేవలోశ్రీస్వామి వారిని దర్శించిన సకల దుఃఖములు తొలగి భక్తాభీష్ట సిద్ధి కలుగునని పురాణోక్తి అని వెల్లడించారు. తిరువీధి సేవలో పాల్గొన్న భక్తులకు విశేష ప్రసాద నివేదన చేశారు.

ఈకార్యక్రమాల్లో దేవస్థానం కార్య నిర్వహ ణాధికారి కే. దామోదర్ రావు, దేవస్థాన అధికారులు, వైదికబృందం, తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఎదుర్కోలు ఉత్సవం

కాగా నేడు రామయ్య కల్యాణ సందర్భంగా గురువారం రాత్రి స్థానిక మిత్ర స్టేడియం నందు శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో కీలకమైన ఎదుర్కోలు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ హాజరై పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు.

# అధికారులే 'ప్రధమ ముద్దాయిలు' !

మొదటి పేజీ తరువాయి..

రెండు రోజుల క్రితం అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లి లో ముక్కుపచ్చలారని చిన్నారులు ఇలాంటి కూల్‌డ్రింక్ సేవించి అస్వస్థతకు గురవడం., కాలం చెల్లిన పానియం వల్లనే ఈ అనారోగ్యం ఏర్పడిందని ధృవపడటం.., ఆపై ప్రభాతవార్త అనేక దుకాణాల్లో పరిశీలించగా అన్నిచోట్లా గరిష్ఠంగా ఆరుమాసాల క్రితమే ఎక్స్‌పయిర్ ఐపోయిన ఆధారాలు చిక్కడం., ఈ అంశాలను ప్రజలముందుంచడం., అందరికీ తెలిసిందే. ముఖ్యంగా జిల్లా స్థాయి ఫుడ్ఇన్‌స్పెక్టర్లు సయితం ఈ ఘోరకలిని గుడ్లప్పగించి చూస్తున్నారే గానీ., కంటితుడుపు కోసమైనా కదలకపోవడంతో వారి పాత్రపైనా అనుమానాలు కలుగుతున్నాయి. ప్రజలకు అనేక మార్గాల్లో అందించబడే ఆహారపానియాల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా నియమ నిబంధనలు విధించిన విషయాన్ని ఇంతకుముందే చెప్పుకున్నాం. ఎందుకంటే ఆహారంతో పాటు సమాజ ఆరోగ్యమూ ప్రధానమైనందున కఠిన చట్టాలను అమలు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 'ఫుడ్‌సేఫ్టీ విభాగం" తన బాధ్యతను పూర్తిగా వదిలేసిందనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. గడచిన మూడురోజులుగా అశ్వారావుపేట మండలంలో వెలుగుచూసిన కూల్‌డ్రింక్స్ కుంభకోణం రాష్ట్ర వ్యాప్త సంచలనమైనా., ఇక్కడి అధికారులకు లెక్కేలేకుండా పోయింది. మరి అనుమానాలు ఎందుకు రావు. అనేక హోటళ్లలో ఆహార నాణ్యత పరిశుభ్రత అంశంలోనూ ఇదే విమర్శలను వీళ్ళు ఎదుర్కొంటున్నారు. రేపటినుంచీ దీనిమీదా వరుస కథనాలను అందిస్తాం. సరే ప్రస్తుతానికి హోటళ్ళ విషయాన్ని కాస్త పక్కన పెడితే., కాలం చెల్లిన కూల్‌డ్రింక్స్ విక్రయాలు విచ్చలవిడిగా పేట్రేగిపోతున్న సంగతి బయటపడిన ప్రస్తుత



పరిస్థితుల్లో ఈ అధికారుల విధులేమిటో చర్చిద్దాం.

### కాలంచెల్లిన పానియాలను నియంత్రించకుంటే కఠిన చర్యలు

ప్రజలకు వివిధ రూపాల్లో అందాల్సిన ఆహార లేదా పానియాల విషయంలో నాణ్యత లోపించినట్లయితే., ప్రత్యేకించి డేట్ ఎక్స్‌పయిర్ ఐపోయిన కూల్‌డ్రింక్స్ అమ్మకాలను సంబంధిత జిల్లాల "ఫుడ్‌సేఫ్టీ" అధికారులు నియంత్రిం చకుంటే అది క్షమించరాని నేరమని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ నొక్కి చెప్పింది. అండర్ సెక్షన్ 39 ఆఫ్ ఎఫ్ఎస్ఎస్ ఏక్ట్ 2006 ప్రకారం ఇలాంటి ప్రమాదకర పానియ విక్రయాలను అధికారులు అడ్డుకోకపోతే., వారి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే, శిక్షలు జరిమానాలు తప్పవని హెచ్చరించింది. మార్కెట్లో అమ్ముడుపోతున్న "కూల్‌డ్రింక్స్ డేట్లు ఎక్స్‌పయిర్ అయిన విషయం తమకు అసలు తెలియదని" డీలర్లు లేదా అధికారులు సాకులు చెప్పి తప్పించుకునే వీలేఉండదని., ఎప్పటికప్పుడు ఈ మార్కెట్‌మీద నిరంతర పర్యవేక్షణ., నియంత్రణ ఉండాల్సిందేనని నిర్దేశించారు. హానికరమైన ఆహారం లేదా పానియాల విక్రయాలను యదేచ్ఛగా అనుమతించిన వారు అండర్ సెక్షన్ 275 ఆఫ్ బిఎన్ఎస్ 2023 ద్వారా శిక్షార్హులని వేరే సందర్భాల్లో తాజాగా తేల్చిచెప్పడం మరోవిశేషం.

### ఉత్పత్తిదారులూ బాధ్యులే : ఎంపి హైకోర్ట్

కాలం చెల్లిన శీతల పానియాల కేసుల్లో ఉత్పత్తిదారులు., డీలర్లు., రిటైల్ వ్యాపారులూ అంతా బాధ్యతవహించాల్సిందేనని మధ్యప్రదేశ్ హైకోర్ట్ 2023లో తీర్పు చెప్పింది. ఇలాంటి ఇష్యూకే సంబంధించి నమోదైన కేసులో "హిందూస్థాన్ కోకకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ వర్సెస్ స్టేటాఫ్ మధ్యప్రదేశ్" కాజ్‌టైటిల్లో న్యాయస్థానం పై విషయాన్ని బల్లగుద్ది చెప్పింది. ఎవరికి వారు ఏదోసాకులతో తమ బాధ్యతలనుంచి తప్పించుకునే వీలు లేదని., ముఖ్యంగా నియంత్రణా వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలని లేకపోతే వీళ్ళనూ ప్రాసిక్యూట్ చేయాల్సిందే నంటూ., పైన పేర్కొన్న బేవరేజెస్ కంపెనీ వేసిన "క్వాష్‌పిటిషన్" ని కొట్టేయడం జరిగింది. ఇదే క్రమంలో కాలంచెల్లిన శీతలపానియ విక్రయ కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌లో కూడా ఉత్పత్తిదారుకి రూ.15లక్షలు, డీలర్‌కి రూ 1 లక్ష జరిమానా విధించిన నేపథ్యమున్నది. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా కోకొల్లలు. అనేక రాష్ట్రాల హైకోర్టులు చాలా సీరియస్‌గా ఉన్నాయి. చట్టాలు పబడ్బందీగా ఫ్రేమ్ అయినాయి. అయినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మరిన్ని ఆసక్తికర డేట్‌ఎక్స్‌పయిర్డ్ వార్తలను రేపటి సంచికలో అందించడం జరుగుతుంది.

# అమ్మ ఆజ్ఞ.. అటెండర్ ఆచరణ..!

మొదటి పేజీ తరువాయి..




బాధాకరం అంటూ ఇల్లందు ప్రజలు ఆరో పిస్తున్నారు.. ఆ కార్యాలయంలో ఏ పని కావాలన్నా అమ్మ సంతకం పెట్టాలన్న అమ్మ కను సన్నుల్లో పనిచేసే ఓ అటెండర్ కు ఆదేశిస్తుంది.. వెంటనే అటెండర్ అమ్మ ఆదేశాలను అమ్మ సంతకం పెట్టడానికి ముడు పులను కట్టబెట్టి అమ్మకు చేర వేస్తున్నారని ఆరో పణలు అమ్మ ఎదుర్కొనడం బా ధాకరం. ఆ కార్యాలయంలో ధృవీకరణ పత్రాలు ముందుకు కదలాలన్నా రైతులకు సంబంధించిన కాగితాలు వ్యాపారాలకు సంబంధించిన పనులు వివాహాలు చేసుకున్న వారి ధ్రువీకరణ పత్రాలు ఇలా ఇల్లందు నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి అనేకమంది ప్రజలు వస్తుంటారు. ఇలా తన పనులకు ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు వచ్చే ప్రజలనుంచి కాసులు వసూలు చేస్తున్నారంటూ ఆరోపణలు బహిరంగంగానే వినబడుతుండడం గమనార్హం. అధికారిని కి ముందస్తుగా ముడుపులు ఇవ్వకుంటే ఆన్లైన్ తీసుకున్న సంబంధిత వ్యక్తుల దృవపత్రాలు రిజెక్ట్ అవుతాయని పలువురు ఆరోపిస్తున్నారు. డిప్యూటేషన్ పై ఇల్లందుకు వచ్చిన సదరు కార్యాలయ అధికారిని వచ్చిన నాటి నుంచి అనేక విమర్శలను ఎదుర్కొంటుందంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అమ్మ ఆజ్ఞతో అటెండర్ పనితనంతో వచ్చిన వారి నుంచి రూ వేలాది రూపాయలు వసూళ్లకు పాల్పడుతూ వస్తున్నారని సమాచారం. ధ్రువీకరణ పత్రాలకు వివిధ వ్యాపారులు రైతులు తమకు సంబంధించిన పనులకు సంబంధించి అన్ని ధ్రువీకరణ పత్రాలు జతపరిచినప్పటికీ అది లేదు ఇది లేదు అంటూ కార్యాలయం చెట్టు ప్రతిక్షణం చేపిస్తున్నారు అంటూ ఒకవేళ ఫిక్స్ చేసిన అమోంట్ ముందస్తుగా చెల్లిస్తే వారి పని సునాయసనంగా జరుగుతుందంటూ పలువురు బాధితులు బాహాటంగానే మాట్లాడుకోవడం శోచనీయం.

### గతంలో ఏసీబీకి చిక్కిన అటెండర్:

అమ్మగారు పనిచేస్తున్న కార్యాలయంలో అవినీతి కి పాల్పడుతూ గతంలో అటెండర్ ఏసీబీకి చిక్కడం గమనార్హం. ప్రస్తుతం సైతం ఈ కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్ అన్ని పనులకు సంబంధించి కాసుల వసూళ్లకు పాల్పడుతున్నారంటూ అమ్మ ఆజ్ఞతో ఆశీస్సులతో అటెండర్ అజమాయిషి చలాయించడంతోపాటు ముడుపుల వసూళ్లకు కోరుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ కార్యాలయంలో అమ్మ కంటే ముందు అటెండర్ కీలక భూమిక పోషిస్తున్నాడని అమ్మ ఆజ్ఞ అటెండర్ ఆచరణ ఆ కార్యాలయానికి వచ్చి ప్రజలకు తీవ్ర ప్రబంధకాలుగా, వారి పనులకు జాప్యం జరుగుతున్నాయని ఆరోపణ వెల్లువెత్తుతున్నాయి.

### పైరవి దారులకు పెద్దపీట

సదరు కార్యాలయంలో ఏ పని కావాలన్నా పలువురు పైరవిదారులు చక చక పనులను చక్కబెడుతున్నారంటూ ఆరోపణలు లేకపోలేవు ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి అందులో కొత్త మొత్తాన్ని పైరవీరుదారులు మిగతావి అమ్మగారికి ము తెలుస్తోంది. సాధారణ వ్యక్తులు తమ ధ్రువీకరణ పత్రాలను ఇతరత్రా పనులకు సంబంధించి సిబ్బందిని అమ్మని కలిసిన ఎటువంటి ప్రయోజనం ఉండడం లేదని పెద్ద పనులు కాసులు కురిపించే పనులు పైరవీ కారుల వల్లే జరుగుతున్నాయంటూ ఆరోపణలు బహిరంగంగా నే వినబడుతున్నాయి.

### రెండేళ్లుగా డిప్యూటేషన్ పైనే అధికారిని విధులు... ఉన్నతాధికారులకు మమకారం ఎందుకో?

ఇల్లందులోని ప్రముఖ ప్రజలందరూ అనునిత్యం ఆ కార్యాలయానికి వెళుతుంటారు. అలాంటి ముఖ్యమైన ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే కార్యాలయం లో పర్మినెంట్ అధికారి కాకుండా డిప్యూటేషన్ పై అధికారిని నియమించి ఉన్నతాధికారులు చేతులు దులుపుతున్నారు. డిప్యూటేషన్ అనేది నెలలోనే ఉంటుంది కానీ ఈ అమ్మగారిపై ఉన్నత అధికారులకు ఉన్న మమకారం ఏంటో కానీ రెండేళ్లగా డిప్యూటేషన్ పైనే తనను కొనసాగిస్తూ ఉండడం సరికాదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాదాయానికి గండి కొడుతూ కాసులను కాజేస్తున్న సంబంధిత కార్యాలయం అధికారిని సహకరిస్తున్న సిబ్బందిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజల తొలగించాలని నియోజకవర్గ ప్రజలు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తల్లాడలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

తల్లాడలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ప్రారంభించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డికి వినతిపత్రం



అందజేశారు. మండలంలో వేలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశారని, కొనుగోలు కేంద్రాలు లేకపోవటంతో దళారులు రంగంలోకి దిగి, రైతులను మోసం చేస్తున్నారని, మార్క్‌ఫెడ్ ద్వారా 2300 రూపాయలకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, కోటిరెడ్డి, నర్సిరెడ్డి, మురళీ రామారావు తదితరులు వినతిపత్రం అందజేశారు.

## తల్లాడలో రిటైర్డ్ ఉద్యోగులు నిరసన ర్యాలి

*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం మంజూరు చేయాల్సిన నిధులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సంఘం కార్యాలయం నుండి నల్లబ్యాడ్జిలు ధరించి, నిరసన ప్రదర్శనతో తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని డిప్యూటి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. పార్లమెంట్‌లో చేసిన చట్టాన్ని ఉపసంహరి ంచుకో వాలని, లెక్చరర్లకు రావాల్సిన బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో



ఆందోళనతో మృతిచెందిన సంఘటనలు కూడా ఉన్నాయని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిటైర్ట్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బెనిఫిట్స్‌ను మంజూరు చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు కుంచం రామకృష్ణారావు, మండేపూడి లక్ష్మయ్య, భీరెడ్డి తిరుపతిరెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, దాదా సాహెబ్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, సుతారి లలిత, దగ్గుల కాంతారెడ్డి, మేకల అనసూర్య, శీలం మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రేమ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

యుక్త వయస్సు బాలికలు ప్రేమ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సిడిపిఓ నిర్మలా జ్యోతి విజ్ఞప్తిచేశారు. బుధవారం రైతు వేదికలో మానవ అక్రమ రవాణా అనే విషయంపై అంగన్‌వాడీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజల్వన చేసిన అనంతరం మాట్లాడుతూ ఎన్ని బాధలు ఉన్నా అధిగ మించి జీవితాలను ముం దుకు తీసుకెళ్ళాలని సమస్యలుంటే అంగన్ వాడి సిబ్బంది దృష్టికి తీసుకురావాలని, ఏదైనా ఆపద ఉంటే టోల్ ఫ్రీ నెం. 100, 1098, 1930లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఓ బలరామకృష్ణ, వైద్యులు, సూపర్‌వైజర్లు రోజా, సత్యవతి, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో గంజాయి డ్రగ్స్ ని నిర్మూలించాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు డిమాండ్

*నేలకొండపల్లి, మార్చి 25!!ప్రభాతవార్త:*

విద్యార్థులు, యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ప్రభుత్వం తక్షణమే నిర్మూలించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో



రాజేశ్వరపురం, ముటాపురం గ్రామాలలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు తొలుత వారి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా!! కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ దేశ విముక్తి కోసం సామ్రాజ్యవాద కసాయితనాన్ని సవాలు చేసి, మృత్యువును ముద్దాడిన విప్లవకారులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ అని ఆయన కొనియాడారు.భవిష్యత్తులో శాస్త్రీయ విద్యా విధానం కొరకై భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు భూక్య వనజ రాథోడ్, ఒక్కంతల ప్రతాప్, ముటాపురం సర్పంచ్ ఏలూరు రామారావు, వార్డు మెంబర్ గుగులోతు వీరు, జిల్లా కమిటీ సభ్యులు రాసాల నవీన్, చీర్ల చక్రి, డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు ఎలమద్ది లెనిన్, మండల నాయకులు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## జ్యూట్ బ్యాగ్‌లను ప్రోత్సహించండి

*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

భవిష్యత్తు తరాల మనుగడ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించి, జ్యూట్ బ్యాగ్‌లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా పంచాయితీ



అధికారి టి. రాంబాబు విజ్ఞప్తి చేశారు. స్థానిక రైతు వేదికలో మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఎర్రు నరసింహారావు సతీమణి పద్మావతి తయారు చేసిన జ్యూట్ బ్యాగ్‌లను పరిశీలించి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఈ బ్యాగ్‌లు దోహదపడేలా ఉన్నాయని ప్రతి రోజు ఏదో ఒక అవసరం బ్యాగ్‌ల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతనంగా గెలిచిన ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ప్లాస్టిక్‌ను నిర్మూలించి జ్యూట్ బ్యాగ్‌లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ విజయలక్ష్మి, ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, ఎంపిఓ సురేష్‌బాబు, తల్లాడ కార్యదర్శి కృష్ణారావు పాల్గొన్నారు.

## మద్దులపల్లి లో మోటార్ రిపేర్ తో నీటి సమస్య పరిష్కారం

### సర్పంచ్ పడిగ నాగమణి

*కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో ఐదవ వార్డులో నెలకొన్న నీటి సమస్య ను పరిష్కరించినట్లు సర్పంచ్ పడిగ నాగమణి బుధవారం తెలిపారు.మోటా రుకు మరమ్మతులు నిర్వహించి నీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్టీ పర్పస్ వర్కర్ చిప్పలపల్లి సత్యం,5వ,వార్డు కు చెందిన సత్తి బాబు,చంద్రకాణీ వెంకన్న, గడ్డం కోటయ్య,కాదనబోయిన నాగయ్య, బి.వెంకన్న,మల్లెబోయిన వెంకట్రాములు, గడ్డం రమేష్ పాల్గొన్నారు.






## ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడిన వ్యక్తికి తీవ్ర గాయాలు

*నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి ఒక వ్యక్తి క్రింద పడి తీవ్ర గాయాలైన సంఘటన ఒకటి చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన షేక్ ఇమాంసాహెబ్ (40) అనే వ్యక్తి బుధవారం ఇంట్లో కొబ్బరికాయలు కోసేందుకు చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి జారి క్రింద పడ్డాడు. దీంతో సదరు వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. ఘటనా స్థలంలో 108 సిబ్బంది ఈయంటీ వెంకట్, పైలెట్ పాలడుగు రామకృష్ణ ప్రథమ లు ప్రథమ చికిత్సలు చేశారు. మెరుగైన వైద్యం కోసం గాయపడిన వ్యక్తిని ఖమ్మం లోని ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

## పండితాపురం సంతలో కత్తులు,కర్రలతోదాడి :

### ముగ్గురికి తీవ్ర గాయాలు

**దాడికి పాల్పడిన ఇరువురిపై కేసు నమోదు**

**ఏఎస్ఐ కె.వెంకటరత్నం వెల్లడి**

*కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:*


కత్తులు,కర్రలతో దాడి చేసి ముగ్గురు వ్య క్తులను తీవ్రంగా గాయపరిచిన సంఘ టన కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంతలో బుధ వారం చోటుచేసుకుంది.ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఏఎస్ఐ కే.వెం కటరత్నం కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి





గ్రామానికి చెం దిన షేక్ మస్తాన్ వలి, షేక్ నాగ సైదులు సంతకు వచ్చి ఐదు మేకలను కొనుగోలు చేశారు.కొనుగోలు చేసిన మేకలను ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా సంత సిబ్బం ది రహదారి రుసుము చెల్లించమని అడి గినందుకు ఆగ్రహం చెంది వారి ఇరువు రు పండితాపురం కు చెందిన సంత సిబ్బంది శీలం నాగేశ్వరరావు, బానోతు లక్ష్మ,బాదావత్ నాగరాజు పై కత్తులు, కర్ర లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ శీలం నాగేశ్వరరావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తర లించి దాడికి పాల్పడిన ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపారు.





# మీ ఇళ్లను ఇలాగే ఉంచుతారా

**- ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం**

**- దుమ్ముగూడెం మండలంలో పలు ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అంకిత్**

**- విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో రాజీకి తావులేదు**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మీ ఇళ్లను ఇలా అపరిశుభ్రంగా ఉంచుతారా



అంటూ జిల్లా కలెక్టర్ అంకిత్ ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు దుమ్ముగూడెం మండలంలోని కె రేగుబల్లి 1 దుమ్ముగూడెం జడ్పీ హెచ్ఎస్ పాఠశాల కస్తూరిబా విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు తొలుత లక్ష్మీనగరం గ్రామం లో ఉన్న కే రేగుబల్లి 1 గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శించి తనిఖీలు నిర్వహించారువిద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఎటువంటి రాజీకి తావు లేదని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు విద్యార్థులకు అందుతున్న ఆహారం, వసతి, పరిశుభ్రత, విద్యా ప్రమాణాలపై సమగ్రంగా పరిశీలించారు కే.రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు వారి చదువు స్థాయి రాబోయే గణిత పరీక్షకు చేస్తున్న సిద్ధత గురించి తెలుసుకున్నారు గత సంవత్సరపు ప్రశ్నాపత్రాలను పరిశీలిస్తూ విద్యార్థుల అవగాహనను ఆయన అంచనా వేశారు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సులభంగా అర్థమయ్యే విధంగా బోధన చేయాలని ముఖ్యంగా విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు అనంతరం పాఠశాల డైనింగ్ హాల్ కిచెన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ అపరిశుభ్రతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారుమీ ఇళ్లలో కూడా ఇలానే ఉంచుతారా" అంటూ సిబ్బందిని ప్రశ్నించారు ఆర్ఓ ప్లాంట్‌ను పరిశీలించి నీటి ట్యాంక్‌ను శుభ్రపరిచే విధానంపై వివరాలు తెలుసుకుని ట్యాంక్‌పై శుభ్రపరిచిన తేదీ తదుపరి శుభ్రపరిచే తేదీని తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. స్టోర్‌రూమ్‌లో కూరగాయల నిల్వలను పరిశీలించిన కలెక్టర్ కేవలం క్యాబేజీ ఆలుగడ్డ మాత్రమే ఉండటాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు ప్రతి రోజూ ఇవే వండుతున్నారా క్యారెట్ బీట్రూట్ వంటి పోషకాహార కూరగాయలు ఎందుకు లేవుఅని ప్రశ్నించారు విద్యార్థులకు సమతుల్య పోషకాహారం అందించడం అత్యంత అవసరమని ఒకే రకమైన ఆహారం



ఇవ్వడం సరికాదని స్పష్టం చేశారు ప్రభుత్వ మెనూ ప్రకారం ఈ రోజు బిర్యానీ వండాల్సి ఉండగా అది అమలు చేయకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు మెనూను కచ్చితంగా పాటించాలని నాణ్యతలో ఎటువంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారుదుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆహార నాణ్యత లోపంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థులతో మాట్లాడి భోజనంపై అభిప్రాయాలను తెలుసుకుని వడ్డిస్తున్న కూరలో టమాట నీళ్లు ఉప్పు కారం తప్పించి ఇతర పదార్థాలు లేకపోవడాన్ని గమనించారు మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై సంబంధిత సిబ్బందిని మందలిస్తూ ఇటువంటి నిరక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుపాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తూ భోజన తయారీ పంపిణీ ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎటువంటి నిరక్ష్యం వహిస్తే సహించబోమని స్పష్టం చేశారు దుమ్ముగూడెం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో తనిఖీ సందర్భంగా మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఆహార నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు అనంతరం స్టోర్‌రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఇతర సరుకుల నిల్వలను తనిఖీ చేశారు ఈ పాఠశాలలో ఆహార నాణ్యత, నిర్వహణపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది బోర్‌వెల్ ఉన్నప్పటికీ తగినంత నీటి సరఫరా లేకపోవడాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే తగిన చర్యలు తీసుకుని పాఠశాలకు సరిపడా నీటి సరఫరా అందేలా చూడాలని దుమ్ముగూడెం తహసీల్దార్‌ను ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో మాట్లాడుతూ ఇటీవల చోటుచేసుకుంటున్న కలుషిత ఆహార ఘటనల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని తెలిపారు పరిశుభ్రత ఆహార నాణ్యత నీటి శుద్ధి అంశాలలో ఎటువంటి నిరక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు పాఠశాలల్లో గుర్తించిన లోపాలను వెంటనే సరిచేయాలని ఆదేశిస్తూ వారం రోజుల్లో మళ్లీ తనిఖీ చేపడతామని హెచ్చరించారు అప్పటికీ పరిస్థితులు మెరుగుపడకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు అధికారులు సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి విద్యార్థులకు ఉత్తమ సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారుఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ మండల ప్రత్యేక అధికారిని విజయలక్ష్మి ఎంపీడీవో వివేక్ రామ్ ఎంఈఓ సున్నం సమ్మయ్య ప్రధానోపాధ్యాయులు సావిత్రి కోటేశ్వరమ్మ శోభారాణి బోధన,బోధ నేతర సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ పీఎస్పీడీ కాంట్రాక్ట్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు 3వ రోజు కొనసాగింపు

**- ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో దీక్ష శిబిరం తొలగించాలని పోలీసుల ఆదేశాలు**

**సారపాక, ప్రభాతవార్త:** భద్రాద్రి ప్రాంతంలోని ఐటీసీ పీఎస్పీడీ




కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షల సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు దీక్ష శిబిరాన్ని తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం కార్మికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. పోలీస్ శాఖ చర్యలను ఖండించిన కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, కార్మికులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.మూడవ రోజు రిలే నిరాహార దీక్షలో జేఏసీ కో కన్వీనర్ షేక్ యాకుబ్ పాషా, జేఏసీ సభ్యులు పూణెం సురేంద్ర, సూరిశెట్టి జగదీష్, రామశెట్టి లక్ష్మి, మేకల శేషమ్మ, డేగల రవి, పిల్లి ప్రభాకర్ రావు, ఆకిలి చంద్రరావు తదితరులు పాల్గొని నిరసనలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి మద్దతుగా ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, ఐటీసీ ఐఎన్‌టీయూసీ నాయకులు, ఐటీసీ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు హాజరై కార్మికులకు సంఘీభావం తెలిపారు.కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, జేఏసీ సభ్యులు కందాల వెంకట్ రెడ్డి, చుక్కపల్లి బాలాజీతో పాటు పలువురు కాంట్రాక్ట్ కార్మికులు ఈ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.అధికారులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్మికులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# నరసాపురంలో ప్రత్యేక డాక్టర్లచే వైద్య శిబిరం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నరసాపురంలో



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్పెషలిస్ట్ వైద్యుల చే ప్రత్యేక వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు ఈ వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ కనకరత్నం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ వైద్య శిబిరంలో గైనకాలజీ చిన్నపిల్లలు ఎముకల మరియు కీళ్ల కంటి దంత జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ వైద్యులు హాజరై సంబంధిత సమస్యలు ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసాపురం వైద్యాధికారి డాక్టర్ సుభాష్ వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్ సమీక్ష**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి గృహప్రవేశాలకు సిద్ధం కావాలని జిల్లా హౌసింగ్ శాఖ పిడి రవీంద్రనాథ్ అన్నారు. బూర్గంపహాడ్ మండలంలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. పోస్ట్ ఫొటో వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నిర్మాణ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులను బిల్లులు పడుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎల్3 లబ్ధిదారులతో చర్చించి త్వరలోనే బిల్లులు మంజూరు అవుతాయని వారికి ధైర్యం చెప్పారు.



ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జమలారెడ్డిని కలిసి గృహ నిర్మాణాల ప్రగతి ప్రణాళికపై చర్చించారు. నిర్మాణ పనులు పూర్తి దశలో ఉన్న లబ్ధిదారులు గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ హామీ నెరవేర్చిన సర్పంచ్, ఉపసర్పంచ్

**- యువత కోసం గ్రౌండ్ అభివృద్ధి**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ఇరవెండి గ్రామంలో ఎన్నికల సమయంలో



ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సర్పంచ్ గుండి బాబురావు, ఉప సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు,యువత కోసం క్రికెట్ గ్రౌండ్‌ను అభివృద్ధి చేయించారు. గ్రౌండ్ క్లీనింగ్ చేపట్టి, ఆధునిక వైబ్రేటర్ యంత్రంతో సమతలీకరణ పనులు నిర్వహించారు.గ్రామ చరిత్రలోనే తొలిసారిగా ఇలాంటి ఆధునిక పద్ధతులతో గ్రౌండ్‌ను సరిచేయడం విశేషంగా నిలిచింది. యువతకు క్రీడలపై ప్రోత్సాహం కల్పించేందుకు ఈ చర్యలు ఉపయోగపడతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీ కృష్ణ, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయం లో శ్రీరామ నవమిని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి ఆలయంలో శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మొదటి రోజు విశ్వక్సేన పూజ పుణ్యాహ వచనం ధ్వజారోహణం అగ్ని ప్రతిష్ఠా కార్యక్రమం హోమం తదితర కార్యక్రమాలను ఆలయ వేద పండితులు నిర్వహించారు మహా కుంభ స్థాపన బలిదానం సాయంత్రం అగ్నికార్యక్రమం భేరితాడన దేవతాహ్వానం బలిదానం తదితర పూజా కార్యక్రమాలను వేద మంత్రాల మధ్య నిర్వహించారు ఈనెల 27వ తేదీన శ్రీరామనవమిని పురస్కరించుకొని



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో పర్ణశాల దేవాలయ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో ఎన్హెచ్ అధికారుల పర్యటన

**- సెకండ్ డైవర్షన్ అలైన్మెంట్ పరిశీలన చేసిన అధికారులు**

**రుద్రంపూర్, మార్చి 25 ప్రభాతవార్త:**
నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్హెచ్ఏఐ) అధికారులు వి.కె.సి.ఎం ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్‌లో భాగంగా నేషనల్ హైవే30కు సంబంధించిన సెకండ్ డైవర్షన్ అలైన్మెంట్ పరిశీలన కోసం బుధవారం ఏరియా ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వికేసిఎం ఎక్స్టెన్షన్ ఫేస్ 2 ప్రతిపాదిత డైవర్షన్ అలైన్మెంట్‌కు సంబంధించిన స్థల పరిస్థితులు, రహదారి మార్గం, భద్రతా అంశాలు, భవిష్యత్ నిర్మాణ పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు, నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, అసిస్టెంట్ కిరణ్ , నేషనల్ హైవే కన్సల్టెంట్, ఏరియా సర్వే ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ (వీకే సీఎం) ఎం.వి నరసింహారావు, ఏజీఎం (సివిల్) రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

**- సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి విద్యా కోర్సులు**

**- యువత సద్వినియోగం చేసుకోండి: జీఎం షాలేం రాజు**

**రుద్రంపూర్, మార్చి 25 ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జి.యం.ఆర్. వరలక్ష్మి సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ అండ్ లైవ్లీహుడ్స్ సహకారంతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణ అందించనున్నట్లు కొత్తగూడెం ఏరియా జియం ఎం.శాలేం రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వృత్తి విద్యా కోర్సులు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ప్రముఖ కంపెనీల సహకారంతో అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించబడతాయి. అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించబడుతుందని అన్నారు. నిపుణుల ద్వారా సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ మరియు బేసిక్ కంప్యూటర్ శిక్షణ అందించబడుతుంది. శిక్షణ పూర్తిచేసిన వారికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. అదనంగా ఉద్యోగ అవకాశాల కల్పనలో కూడా సహకారం అందించబడుతుంది. 18 నుండి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులనీ అన్నారు. ఖిఖిడ్రైవాల్ ఫాల్స్ సీలింగ్ టెక్నిషియన్, వెల్డింగ్ ఫ్యాబ్రికేషన్ టెక్నిషియన్, ఆటోమొబైల్ టూ వీలర్ టెక్నిషియన్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (హోటల్ మేనేజ్‌మెంట్), ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్, రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండీషనింగ్ (ఆర్ఏసీ) టెక్నిషియన్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ టెక్నిషియన్, ఎక్స్కవేటర్ ఆపరేటర్ఖిఖి లో శిక్షణ ఉంటుందని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరదలచిన అభ్యర్థులు కొత్తగూడెం ఏరియా సింగరేణి వి.టి.సి వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.యం.తో పాటు ఎస్.ఓ టు జి.యం. ఎం.వెంకటేశ్వరరావు, కోటి రెడ్డి, ఏజీఎం పర్సనల్ జి.వి. మోహన్‌రావు, జి.ఎం.ఆర్ సంస్థ ప్రతినిధులు, ఇతరులు పాల్గొన్నారు.



## కలహాలు మాని, కలిసి జీవించాలి

**- షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామి హింద్**

**రుద్రంపూర్, మార్చి 25 ప్రభాతవార్త:**
మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మనమంతా పరస్పరం సోదరులం. అందరం కలిసి ఒకరి సుఖదుఃఖాలను మరొకరు పంచుకుంటూ జీవించాలని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్, రామవరం శాఖ, కొత్తగూడెం కార్పొరేషన్, సుభాష్ చంద్రబోస్ నగర్ 14 వ వార్డులో ఏర్పాటు చేసిన "ఈద్ మిలాఫ్ " కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మనిషి స్వార్థం స్వలాభాన్ని వీడి, కల్మషం లేని మనసుతో సమాజం లో జీవించాలని, అందరూ బాగుండాలి అందులో నేను ఉండాలి అని భావించినప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. సి.పి.ఐ సభ్యులు గుత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ... మతాలన్నీ మంచినే బోధిస్తాయని, వారి వారి మత విశ్వాసాలు పాటిస్తూ ఇతరుల మత విశ్వాసాలను కూడా గౌరవించాలని కోరారు. వార్డు కౌన్సిలర్ కూరపాటి సుధాకర్ రాజు మాట్లాడుతూ ఒకరి పండుగలను మరోకరు గౌరవించుకుంటూ కలిసి మెలిసి జీవించాలని కులమతాలకు అతీతంగా ఇలాంటి "ఈద్ మిలాఫ్"కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జమాతే ఇస్లామి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ సూఫర్ మార్కెట్ అధినేత నారాయణ, తోట శీను, వెల్డింగ్ షాప్ నారాయణ రాజు, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు రబ్బాని, మసీద్ అధ్యక్షుడు జైనులాబుద్దీన్, సెక్రటరీ మస్తాన్, శిరిషా, ఆరాధ్య, క్రీసోలైట్, జమాత్ సభ్యులు షమీం, రహ్మతుల్లాహ్ హుస్సేనీ, అజ్మత్, ఇర్ఫాన్, యం.పి.జే అధ్యక్షుడు మన్నాన్, సాయి వెంకట్, ఆలం అధిక సంఖ్యలో మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# స్పందన...

**- వార్త కథనంపై స్పందించిన ఇరిగేషన్ అధికారులు**

**- ఆక్రమణ... దారుడుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అధికారులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలోని ఈనెల 22 వ తారీఖున అధికారుల కనుసన లో చెరువు శిఖం కబ్జా అనే శీర్షిక వార్త జాతీయ దినపత్రిక లో వచ్చిన కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. బుధవారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి లో ఉన్న రావి కొయ్య చెరువు కట్టను ఇరిగేషన్ డి ఈ కృష్ణ శంకర్ అదేవిధంగా ఏ ఈ నరసింహారావు లుఆక్రమణకు గురైన చెరువు కట్టను క్షుణ్ణంగా పరిశీలించినారు ధ్వంసం చేసిన చెరువు కట్టను ఆక్రమించుకున్న భూమిని కొలతలు తీసుకొని ఉన్నతస్థాయి అధికారులకు నివేదిక అందజేయునున్నట్లు తెలిపారు. అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఆక్రమణ దారుడు పై ఫిర్యాదు చేయగా స్థానిక పోలీసులు స్పందించి ఆక్రమణ దారుడికి సమాచారం ఇచ్చి వారంలో ధ్వంసం చేసిన చెరువు కట్టను తిరిగి చేపట్టాలని లేనియెడల నీపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.అదేవిధంగా ఫారెస్ట్ భూమి తో పాటు జాతీయ రహదారి రోడ్డు సైతం ఆక్రమించుకున్నట్లు గుర్తించామన్నారు దీంతో ఫారెస్ట్ తో పాటు రెవిన్యూ అధికారులకు సైతం ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు అలానే ఆక్రమణకు గురైన చెరువు శిఖం భూములను స్వాధీన పరుచుకుంటామన్నారు. మండలంలో ఉన్న చెరువు శిఖలాలను ఆక్రమించుకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదు అన్నారు వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ భూములను స్వాధీన పరచుకోవడం జరుగుతుందని తెలిపారు...

వార్త కథనంతో వెలుగులోనికి వచ్చిన చెరువు కట్ట కబ్జా పై అధికారులు స్పందించి ఆక్రమణ దారుడు పై కేసు నమోదు చేయడంతో పాటు చెరువు కట్టను ఆక్రమణ దారుడు చెరలో నుండి కాపాడిన వార్త యాజమాన్యానికి తిప్పనపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.









## రైల్వే పనులను పరిశీలన

**- ఏరియాలో పర్యటించిన రైల్వే అధికారులు...**

**రుద్రంపూర్, మార్చి 25 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిహెచ్‌పి, రుద్రంపూర్ రైల్వే సైడింగ్‌లను రైల్వే అధికారులు పర్యటించారు. సీనియర్ డిఓఎం డి. నరేంద్ర వర్మ, డిఈఈ దీపేంద్ర మార్వార్, సీనియర్ డిఈఈ ఆర్. ప్రసన్న కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, ఆర్‌సిహెచ్‌పి ఇన్‌చార్జ్ ఎస్.ఈ (ఈ ఎం) అజ్మీర శ్రీనివాస్ రైల్వే అధికారులకు శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్శనలో భాగంగా రైల్వే అధికారులు కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిహెచ్‌పి, రుద్రంపూర్ రైల్వే సైడింగ్‌ను సింగరేణి అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైటింగ్ సదుపాయాలు, రవాణా సంబంధిత అంశాలను పరిశీలించారు.

## జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 25:**
మండల కేంద్రంలో రైతుల దశాబ్దాల కల త్వరలో నెరవేరబోతోంది. మండల కేంద్రంలోని ఒంటి గుడిసె క్రాస్ రోడ్డు సమీపంలో ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 2018లో 10 ఎకరాల స్థలంలో శాశ్వత మార్కెట్ నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఏనుకూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో జూలూరుపాడు మండలం కొనసాగుతోంది. దశాబ్దాల నుంచి జూలూరుపాడు లో తాత్కాలిక మార్కెట్ యార్డును ఏర్పాటు చేసి రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేస్తున్నారు. రైతుల సౌకర్యార్థం దృష్ట్యా మండల కేంద్రంలో శాశ్వత మార్కెట్ యార్డు నిర్మాణం జరపాలని రైతులు, రైతు సంఘాలు పలు కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ నేపథ్యంలోనే వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేశారు. ప్రభుత్వం ద్వారా మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం నిధుల మంజూరుకు తన వంతు బాధ్యతగా పనిచేశారు. ఇందులో భాగంగానే మార్కెట్ యార్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.3.03 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. ఈ నిధుతో తొలుత భూమి చదును చేసే కార్యక్రమాలకు అధికారులు, నాయకులు కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నెల రోజుల్లోపు భూమి చదును చేసే ప్రక్రియను పూర్తి చేస్తామని, వచ్చే సీజన్ నాటికి మార్కెట్ భవన నిర్మాణాలు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. శాశ్వత మార్కెట్ యార్డ్ అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల గ్రామాల రైతులకు పంట ఉత్పత్తుల విక్రయాలతో పాటు మార్కెట్లో పనిచేసే హమాలీలు, కొనుగోళ్లు జరిపే ట్రేడర్లకు సైతం ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెటింగ్ శాఖ కార్యదర్శి ఎం.ఏ.అలీం, డీఈ ఏలేష్, ఏన్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం, మార్కెట్ కార్యదర్శి అనూష, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ తో పాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయి

- శారీరక ఆరోగ్యం మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యం
- కొత్తగూడెం ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్ 2 ప్రారంభం
- ప్రారంభించిన కార్పొరేషన్ మేయర్ గణేష్
- పాల్గొన్న సింగరేణి డివైజీఎం పాలడుగు శ్రీనివాస్, సీఐ నరేష్ కుమార్

కొత్తగూడెం, మార్చి 25 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న మేయర్ గణేష్



పాలడుగు శ్రీనివాస్ డివైజీఎం



టాస్ వేస్తున్న మేయర్

క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో జరగాలని మానసిక ఉల్లాసానికి శారీరకదా ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ నాయక్ అన్నారు. కొత్తగూడెం ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ను నిర్వాహకులు బుధవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ ఈ పోటీలను ప్రారంభించారు. సింగరేణి డీవై జీఎమ్ పాలడుగు శ్రీనివాసరావు, సీఐ నరేష్ కుమార్ లతో కలిసి మాట్లాడారు. ప్రస్తుత దయానందిన జీవితంలో ఆరోగ్యం పట్ల చాలావరకు అశ్రద్ధ చూపుతున్నారని, వ్యాయామం చేయడానికి కూడా సమయం సరిపోవడం లేదని, కానీ ప్రతి ఒక్కరు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడలు, వ్యాయామానికి కేటాయిస్తే మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని గెలిచిన, ఓడిన కానీ క్రీడాకారులు ఒకరితో ఒకరు స్నేహపూర్వకంగా నడుచుకోవాలని అన్నారు. తొలి రోజు జరిగిన పోటీలను ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, వెలుగు రాజేందర్, రేశ్వంత్ (బబ్లు ),సీతారాం నాయక్, డాక్టర్ పవన్, ఆర్గనైజర్ భాస్కర్, రమేష్, అప్పన్న, అశోక్, జాహెద్, చిన్న బాబు, నాని ఇరు జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.



మేయర్‌కి బౌలింగ్ వేస్తున్న సిఐ నరేష్

# రాష్ట్ర స్థాయిలో మహిళా కానిస్టేబుల్ సత్తా...

- పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో రెండు బంగారు పతకాలు
- సుష్మను అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, మార్చి 25 ప్రభాతవార్త:

సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా ఏఆర్ విభాగంలో విధులు నిర్వర్తిసున్న మహిళా పోలీసు కానిస్టేబుల్ డి.సుష్మ 100 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెం విభాగాలలో బంగారు పతకాలను సాధించారు. విశేష ప్రతిభ కనబరచి పంజాబ్ లో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో ఐదవ స్థానంలో నిలిచిన సుష్మ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గెలుపోటములు సహజమని, మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు

- ఆదివాసులకు నిత్యావసర సరుకుల,చీరల పంపిణీ

పాల్వంచ టౌన్,మార్చి 25, ప్రభాతవార్త:

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ములకలపల్లి మండలం,పేట చెరువు గ్రామంలోని గొత్తి కోయ ఆదివాసులకు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం ఆధ్వర్యంలో సుమారు 150 కేజీల బియ్యం,కూరగాయలతో పాటు, 30 చీరలను గిరిజన కుటుంబాలకు పంపిణీ చేశారు. తమ అభిమాన నటుడి పుట్టినరోజును ఆడంబరాలకు దూరంగా ఉంటూ,సామాజిక సేవతో జరుపుకోవడం విశేషం.ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ.. "రామ్ చరణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉంది,ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తాం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గోలి సందీప్, లక్ష్మీ ౣనారాయణ,రహీం,శ్యామ్, భాషా, మస్తాన్, నాగరాజు, ఇతర అభిమానులు పాల్గొన్నారు.



# పెద్దమ్మగుడిలో వసంత నవరాత్రులు ఘనంగా నిర్వహణ

పాల్వంచ టౌన్,మర్చి 25,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురంజగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో జరుగుతున్న శ్రీదేవి వసంత నవరాత్రోత్స వాలలో భాగంగా బుధవారం 7వ రోజు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు ప్రాతఃకాలార్చన, శ్రీచక్రార్చన, సూర్యనమస్కారాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,శ్రీ సూక్త పారాయణం, చండీ సప్తశతి పారాయణాలతో వైభవంగా కొనసాగాయి. అనంతరం అమ్మవారికి హారతులు, మంత్రపుష్పం, మహానివేదన నిర్వహించారు. మధ్యాహ్నం 2.30 గంటల నుండి మల్లెపూలతో లక్ష కుంకుమార్చన,శ్రీ లలితాసహస్రనామ హవనం నిర్వహించగా,రాత్రి నీరాజన మంత్రపుష్పం అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, అర్చకులు, ఋత్వికులు, సిబ్బంది పాల్గొన్నారు.







చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# శ్రీ రామాలయ భజన మందిరంలో కలశ ప్రతిష్ఠ పూజలు ఘనంగా నిర్వహణ

పాల్వంచ టౌన్,మార్చి 25,ప్రభాతవార్త:



పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఉన్న శ్రీ రామాలయ భజన మందిరం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రాజగోపురం,ప్రాకార గోపురాల కలశ ప్రతిష్ట పూజలను బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి ఆధ్వర్యంలో అర్చకులు సంప్రదాయబద్ధంగా ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్చకులు ఆయనను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో దేవాలయ ఈఓ ఎన్.రజనీ కుమారి,సిబ్బంది, పూజారి కందాల ఆనంద కుమార్ ఆచార్యులు,ధనలక్ష్మి ౣ రాము, కాంట్రాక్టర్ లక్ష్మి ౣపతి కిషోర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీస్ లో తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం

- టీజీ ఎస్ పి ఆఫ్ ఆధ్వర్యంలో 150 మంది సిబ్బందితో స్వచ్ఛంద రక్తదానం
- సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ సౌజన్యంతో శిబిరం

**పాల్వాంచ టౌన్,మర్చి 25,ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా ఐపీఎస్ ఆదేశాల మేరకు,తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 2026లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది. పాల్వంచ కేటీపీఎస్ 7వ దశ ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కార్యాలయంలో,తలసేమియా బాధిత చిన్నారులకు సహాయార్థం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సౌజన్యంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది ఎస్పీఎఫ్ సిబ్బంది,జెన్కో ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కమాండెంట్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, డీజీ స్వాతి లక్రా ఐపీఎస్ మార్గదర్శకత్వంలో ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు ఈ రక్తదాన శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.కార్యక్రమానికి సహకరించిన ఎస్పీఎఫ్ సిబ్బంది, అధికారులు, మీడియా ప్రతినిధులకు టీజీఎస్పీఎఫ్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 7వ దశ చీఫ్ ఇంజనీర్ జె. సూర్యనారాయణ, 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు పాల్గొన్నారు. అదేవిధంగా అడిషనల్ కమాండెంట్ పి. కోటేశ్వరరావు, అసిస్టెంట్ కమాండెంట్ ఎస్. చంద్రశేఖర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, మైబూబ్ పీరా,ఎస్పీఎఫ్ సిబ్బంది,కేటీపీఎస్ కార్మికులు తదితరులు హాజరయ్యారు.



# 10 నెలల పసికందుకు హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ మార్పిడి చికిత్స విజయవంతం

**- విలేకరుల సమావేశంలో సోమాజిగూడ యశోద వైద్యులు**



**ఖమ్మం వైద్య విభాగం,మార్చి25(ప్రభాతవార్త):**

హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో 10 నెలల పసికందుకు హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ మార్పిడి చికిత్స చేసి కొత్త జీవితాన్ని అందించారు.ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఖమ్మం యశోద మెడికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ కుమార్ వివరాలు వెల్లడించారు.ఖమ్మం ప్రాంతానికి చెందిన 10 నెలల బాబు ఎముక మజ్జ వైఫల్యంతో బాధపడుతున్న తరుణంలో ఆ బాబు తల్లిదండ్రులు హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం అరుదైన శాస్త్ర చికిత్స అందించి వైద్యులు అత్యాధునిక హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ మార్పిడి చేసి కొత్త జీవితాన్ని అందించారని ఖమ్మం యశోద మెడికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ కుమార్ వెల్లడించారు . ఇది వారసత్వంగా వచ్చే అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా అనే అరుదైన ఎముక మజ్జ వ్యాధి . గతేడాది డిసెంబర్ 26న సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తీసుకొచ్చారు . సమగ్ర క్లినికల్ పరీక్షల అనంతరం అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా ఉన్నట్లు మరియు ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉండటాన్ని గుర్తించారు . శస్త్రచికిత్స పూర్తిచేసుకున్న చిన్నారితో వైద్య బృందం నిర్ధారణ అయిందని ఇది తీవ్రమైన థ్రోంబోసైటోపె నియా , రక్తస్రావం , ప్రమాదంతో కూడిన అరుదైన వారసత్వంగా వచ్చే ఎముక మజ్జ వైఫల్య రుగ్మతగా గుర్తించి తండ్రి మూల కణాలను ఉపయోగించి హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ జనవరి 8న విజయవంతంగా నిర్వహించారు . బాబు వైద్యపరంగా స్థిరంగా ఉన్నాడని నిర్ధారించుకున్న తరువాత డిశ్చార్జ్ చేశామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు , బాల కృష్ణ , నాగార్జున పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం అర్బన్,మార్చి25(ప్రభాతవార్త):**

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన మానవత్వాన్ని చాటుకున్నారని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గా ఉన్నటువంటి అన్నం శ్రీనివాసరావు తెలిపారు.మంగళవారం అధికార యంత్రాంగం తరపున అఫీషియల్ మీటింగ్ కు హాజరైన అట్టి సనావేశం లో అన్నం శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కు అన్నం ఫౌండేషన్ లో ఉన్నటువంటి వివిధ ప్రాంతాలకు, మతాలకు చెందిన అనాథ, అభాగ్య, దివ్యాంగుల కష్టాలను గురించి వివరించారన్నారు .వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మానవీయ కోణంలో స్పందించి అక్కడే మీటింగ్లో ఉన్నటువంటి జిల్లా అధికారులను అన్నం ఫౌండేషన్ అనాథ శరణాలయాన్ని సందర్శించి వారికి అనాథ శరణాలయంలోనే ఆధార్ కార్డులు ,సదరన్ సర్టిఫికెట్స్, ఆసరా పెన్షన్స్ ,కోసం అలాగే ప్రభుత్వ రేషన్ బియ్యం అందించుటకు ప్రభుత్వ పరిధిలో అన్ని సౌకర్యాలు వన్ మ్యాన్ వన్ ఇండియా బేస్డ్ లో ఈ యొక్క దిక్కులేని దివ్యాంగులకు అందించడం కొరకు అధికారులను ఆదేశించారన్నారు. కాగా బుధవారం జిల్లా రెవిన్యూ అధికారి పద్మశ్రీ, డిడి శ్రీమతి జ్యోతి,ఐటీ అండ్ ఆధార్ కార్డు ఇన్చార్జి దుర్గాప్రసాద్ అన్నం ఫౌండేషన్ ని సందర్శించి ఈ యొక్క దివ్యాంగులను పలకరించి పరిశీలించి ప్రభుత్వ సదుపాయాలు వీరికి చెందే విధంగా ప్రభుత్వం తరఫున ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.వీరందరికీ మానసిక చికిత్స కొరకు హైదరాబాదు మానసిక వైద్యశాల ఎర్రగడ్డకు పంపుటకు తగు ఏర్పాట్లు పోలీసు, జ్యుడీషరీ కోర్టు ద్వారా ఏర్పాట్లు చేస్తామని, అలాగే డిఎం, హెచ్ ఓ,తో సంప్రదించి మెడికల్ సపోర్ట్ కూడా చేస్తామని చెప్పారన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు అన్నం శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

# రామయ్య సేవల్లో విద్యుత్ శాఖ

**– శ్రీరామనవమికి ఎటువంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు**





**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో అతి వైభవంగా నిర్వహించబడనున్న శ్రీ రామనవమి మరియు పట్టాభిషేక మహోత్సవాల దృష్ట్యా, భక్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు భద్రాచలం విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో విస్తృత మరియు సమగ్ర ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ ఏర్పాట్లలో భాగంగా,33 కేవీ భద్రాచలం ఫీడర్పై విద్యుత్ అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించి, లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించారు.అవసరమైన చోట్ల ఇన్సులేటర్లు మార్చి విద్యుత్ సరఫరా నాణ్యతను మరింత మెరుగుపరిచారు.దేవస్థానానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 11 కేవీ టెంపుల్ ఫీడర్ ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా అందించబడుతుంది. ఈ ఫీడర్పై ప్రత్యేక నిర్వహణ చేపట్టి, ఎత్తుగా ఉన్న చెట్లను తొలగించేందుకు ఐటీసీ సారపాక సంస్థ సహకారంతో బకెట్ ట్రక్ వినియోగించి సమర్థవంతంగా పనులు పూర్తి చేయబడ్డాయి. ఐటిడిఏ ప్రాంతంలో ముఖ్యమంత్రి కార్యక్రమం దృష్ట్యా, 11 కేవీ ఐటిడిఏ ఫీడర్పై కూడా ప్రత్యేక చర్యలు తీసుకొని, బకెట్ ట్రక్ సహాయంతో ఎత్తైన చెట్ల కొమ్మలను తొలగించడం ద్వారా నిరంతర విద్యుత్ సరఫరాకు మార్గం సుగమం చేశారు. అధికారుల ఆదేశాల మేరకు, భద్రాచలం మండల పరిధిలోని అన్ని ట్రాన్స్ఫార్మర్ల 11 కేవీ హెచ్టీ సైడ్ ఫ్యూజ్ సెట్లకు ఆధునిక మోనోప్లాస్ట్ అమర్చారు. ఈ వినూత్న చర్య వల్ల పక్షులు, తొండలు, బల్లులు వంటి జీవులు ఫ్యూజ్లను తాకినప్పటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా సమర్థ రక్షణ కల్పించబడ్డాయి.శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మండపం మరియు మిథిలా స్టేడియంను వీవీఐపీ, వీఐపీ మరియు ఇతర విభాగాలుగాఉన్నాయి , ప్రతి విభాగానికి ప్రత్యేక ఎర్తింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సమగ్ర ఏర్పాట్ల ద్వారా షార్ట్ సర్క్యూట్ మరియు ఎర్త్ లీకేజీ వంటి ప్రమాదాల నుండి రక్షణ కల్పిస్తూ, వీవీఐపీ, వీఐపీ ప్రముఖులు మరియు భక్తుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చారు.ఈ విధంగా, ప్రతి చిన్న అంశాన్నీ దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి, భక్తులందరికీ సురక్షితమైన, అంతరాయం లేని మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని దర్శించేందుకు వచ్చే లక్షలాది మంది భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా పాల్గొనడానికి ఈ ఏర్పాట్లు దోహదపడనున్నాయి.అదే విధంగా భద్రాచలం డివిజన్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం – పర్ణశాల ప్రాంతంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో జరగనున్న శ్రీ రామనవమి మరియు పట్టాభిషేక మహోత్సవాల దృష్ట్యా, భక్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు దుమ్ముగూడెం మండల విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో విస్తృత మరియు సమగ్ర ఏర్పాట్లు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా, 33 కేవీ చర్ల ఫీడర్ మరియు దేవస్థానానికి సరఫరా అందించే 11 కేవీ పర్ణశాల ఫీడర్పై విద్యుత్ అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించి, లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించారు. అలాగే, అవసరమైన చోట్ల ఇన్సులేటర్లను మార్చడం ద్వారా విద్యుత్ సరఫరా నాణ్యతను మరింత మెరుగుపరిచారు. అదనంగా, దేవస్థానానికి ప్రత్యేకంగా రెండు 25 కేవీఏ సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్లు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. ఈ చర్యల వల్ల విద్యుత్ సరఫరా సామర్థ్యం పెరిగి, ఎటువంటి అంతరాయం లేకుండా భక్తులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందుబాటులో ఉండే విధంగా సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేశారు.




# సన్ మెర్జెస్ సంస్థ ద్వారా ఖమ్మం విద్యార్థులకు మేలు...

**- విద్యార్థుల నమ్మకాన్ని గెలిచిన సంస్థ...**

**- విదేశీ విద్యలో ఖమ్మం విద్యార్థులకు కొత్త అవకాశాలు**

**- కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగేందర్...**

**- ఖమ్మంలో సన్ మెర్జెస్ సంస్థ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభం...**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త :**

విదేశీ విద్యా రంగంలో విశ్వసనీయ సేవలు అందిస్తూ, విదేశీ విద్య కోసం సరైన మార్గదర్శకత్వం అవసరమని భావించిన సుధాకర్, ప్రభాకర్ తోటమళ్ళ ల సారద్యం లో ఖమ్మం లో విదేశీ విద్యా సంస్థ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల యుగేందర్ అన్నారు.అలాంటి సేవలను అందించే సంస్థలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని యుగంధర్ పేర్కొన్నారు.బుధవారం ఖమ్మం నగరంలోని మమత రోడ్డులో గల డిలైట్ మండి రెస్టారెంట్ కాంప్లెక్స్ లో సుధాకర్ తోట మల్ల, ప్రభాకర్ తోట మల్ల ల సారద్యం లో ఏర్పాటు చేసిన సన్ మెర్జెస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ సంస్థ కార్యాలయాన్ని యుగేందర్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు ఇది ఒక మంచి వరమని అన్నారు. విదేశీ విద్య కోసం సరైన మార్గదర్శకత్వం అవసరమని, అలాంటి సేవలను అందించే సంస్థలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విదేశీ విద్యకు సంబంధించి సరైన సమాచారం లేని సమయంలో 2005వ సంవత్సరంలో హైదరాబాదు నగరంలో ఈ సంస్థ ప్రారంభమైందని ఆ సమయంలో విదేశీ విద్యకు సంబంధించి సరైన సమాచారం లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.ఆ సంస్థ ప్రారంభమైన తర్వాత ఆ ఇబ్బందులు తొలిగాయని యుగంధర్ అన్నారు. కోర్సు ఎంపిక, వీసా ప్రక్రియ లాంటి సమస్యలను సానుకూలంగా పరిష్కరించి విద్యార్థులకు ఒక నమ్మకమైన మార్గదర్శక వేదిక ను సృష్టించిన సుధాకర్ ప్రభాకర్ లు అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఈ సంస్థకు 100 వీసా సక్సెస్ రేటు ఉందని, విదేశీ విద్యలో వీసా ప్రక్రియ అత్యంత కీలకమైన దశగా భావిస్తారన్నారు. డాక్యుమెంటేషన్, ఫైనాన్షియల్ ప్రూఫ్స్, స్టేట్మెంట్స్ ఆఫ్ పర్సన్, ఇంటర్వ్యూ లాంటి ప్రతి అంశంలో శిక్షణ ఇవ్వడం వల్ల విద్యార్థులు ధైర్యంగా వీసా ఇంటర్వ్యూలను ఎదుర్కొని విజయవంతం అవుతున్నారని యుగంధర్ తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సేవలను ఒకే చోట అందించడం ద్వారా విద్యార్థులకు సులభతరం చేస్తుందని తెలిపారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా విదేశీ విద్యా ప్రయాణాన్ని ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. ఖమ్మంలో ఈ కొత్త బ్రాంచ్ ప్రారంభం కావడం స్థానిక విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం ఉందన్నారు.ఇప్పటివరకు విదేశీ విద్య కోసం హైదరాబాదు లాంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని ఇక ముందు ఖమ్మంలోనే నాణ్యమైన కన్సల్టెన్సీ అందుబాటులోకి రావడం వలన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇది మరింత ఉపయోగకరంగా మారనుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, విద్యావేత్తలు తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విదేశీ విద్యలో సరైన మార్గదర్శకత్వం ఎంతో అవసరమని తెలిపారు.సంస్థ యాజమాన్యం సుధాకర్ ప్రభాకర్ లు మాట్లాడుతూ కన్సల్టెన్సీ నిర్వహించడం మాత్రమే తమ లక్ష్యం కాదని, ప్రతి విద్యార్థి భవిష్యత్తును నిర్మించడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు.సరైన మార్గదర్శకత్వం ఉంటే ప్రతి విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో ఎదగగలరని వారి విజయమే తమ విజయం అని పేర్కొన్నారు. నాణ్యమైన సేవలను అందించడం ద్వారా విద్యార్థుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తమ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ఎదుట కాంట్రాక్టర్ నిరసన

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 25:**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం ఓ కాంట్రాక్టర్ అతని కుటుంబ సభ్యులతో కలసి తనకు ఇవ్వాల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలని కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశాడు. వివరాల్లోకెళితే మల్లెల మడుగు గ్రామానికి చెందిన జాలే శ్రీనివాస్ రెడ్డి గత కొన్ని సంవత్సరాల క్రితం మండలంలోని గొల్లగూడెం, ఎలకలగూడెం, మనుబోతులపాడు అనే మూడు పంచాయతీలలో (ఆర్డబ్ల్యూఎస్) రూరల్ వాటర్ సప్లై శానిటేషన్ పనులను నిర్వహించాడు. అయితే ఆ పనులు పూర్తయినప్పటికీ ఆ పంచాయతీల నుండి ఆయనకు కొంత సొమ్ము రావాల్సి ఉంది. ఎన్నిసార్లు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, ఉపసర్పంచులను ఆయనకు రావలసిన బిల్లులకు సంబంధించి బిల్లులు చేయమని పదేపదే అడిగిన ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆ కాంట్రాక్టు పనులు చేసేందుకు చేసిన అప్పులు కట్టలేక ఇంట్లో గడవక తన



పరిస్థితి ధీనస్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశాడు. చేసేదేమీ లేక తనకు రావలసిన డబ్బులు ఇప్పించండి మహాప్రభో అంటూ ఎంపీడీవో కార్యాలయం ముందు పడుకొని నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు. కార్యదర్శులు అందర్నీ పిలిపించాలని పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని కోరానని ఎంపీడీవో ముత్యాలరావు తెలిపారు. కాంట్రాక్టర్కు బిల్లులు రావాల్సి ఉంటే పంచాయితీలోని నిధులను బట్టి బిల్లులు చేస్తామన్నారు.

## ఆర్థిక సహాయం అందచేసిన మున్నూరుకాపు సంఘం

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 25:**

అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీకి చెందిన సంగు కిరణ్ ప్రైవేట్ ఎలక్ట్రీషన్ గా పనిచేస్తూ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మృతి చెందినారు . వారి దశ దిన ఖర్చుల నిమిత్తం గాను అశ్వాపురం మండల మున్నూరు కాపు సంఘం తరపున ఈరోజు 11,500 రూపాయల ఆర్థిక సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు,యువజన సంఘం మండల అధ్యక్షుడు పర్వత నరేష్



,సభ్యులు మామిడి శ్రీను, బచ్చు వెంకటరమణ,తోట వేణు, దండి రాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత సర్వే ఉద్యోగులకు పదోన్నతి కొరకు పరీక్షలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నందు పని చేస్తున్న అంతర్గత సర్వే మజ్దూర్ ఉద్యోగులకు అసిస్టెంట్ చైన్మెన్ అండ్ జీఎఫ్ ప్రొమోషన్ కొరకు బుధవారం పైలట్ కాలనీ ఎంవీటీసీ కార్యలయం నందు రాత, ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 9 పోస్టులకు గాను 6 గురు అభ్యర్థులు హాజరై వ్రాతపరీక్షతో పాటు ప్రాక్టికల్ పరీక్షలో పాల్గొన్నారు. అధికారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు,ఇట్టి పరీక్షలో పాల్గొన్నా అభ్యర్థులలో సీ నియారిటీ, మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి ఫలితాలను అదే రోజు సాయంత్రం 5:00 గంటలకు నోటీస్ బోర్డ్ ద్వారా తెలియజేయడం జరిగిందని ఎంపికైన అభ్యర్థులను ఖాళీలకు అనుగుణంగా అస్సిస్టెంట్ చైన్మెన్ అండ్ జీ ఎఫ్ పోస్టులలో నియామకం చేయబడుతుందని ఏరియా అధికార ప్రతినిధి,



డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలిపారు. ఈ పరీక్షను ఏరియా ఎస్వో టూ జిఎం బి. శ్రీనివాస చారి పర్యవేక్షణలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో డిజిఎం (సర్వే) దయాకర్ సీనియర్ పిఓ శ్రీ సింగు శ్రీనివాస్ , ఎంవిటిసి మేనేజర్ నాగేశ్వర రావు, జూనియర్ అసిస్టెంట్ శ్రియ వైష్ణవి పాల్గొన్నారు.

## ఈ నెల 27న మణుగూరు ఏరియాలో సేవ్ సింగరేణి పోరు జాత

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)**

**మణుగూరు బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:**

సింగరేణి భవిష్యత్తు కోసం కార్మికుల భద్రత కొరకు తల పెట్టిన పోరు జాత ఈ నెల 27న ఉదయం 6గంటలకు మణుగూరుకు రానుందని మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని మైన్స్,డిపార్ట్మెంటులల్లో గేట్ మీటింగ్ నిర్వహించనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) మణుగూరు బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఒక్క కార్యకర్త ఎర్ర చొక్కా,ఎర్ర జెండాతోమణుగూరులో



ఈ నెల 27న ఉదయం 9:00లకు ఉదయం జిఎం కార్యాలయం నుండి భారీ ప్రదర్శనగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాతలో ఏఐటీయూసీ కార్యకర్తలతో పాటు సీపీఐ జిల్లా సమితి సభ్యులు, మండల పట్టణ కార్యదర్శి లు, మండల పట్టణ కార్యవర్గ సభ్యులు, శాఖ కార్యదర్శి లు కార్మికులు,పార్టీ , ప్రజాసంఘాల బాధ్యులు అందరూ ఉదయం 9.30 కి మణుగూరు సింగరేణి జీ ఎం కార్యాలయం కు చేరుకొని ర్యాలీ లో పాల్గొని విజయ వంతంచేయాలని అయన కోరారు. సిపిఐ మణుగూరు పట్టణ, మండల కార్యదర్శులు సుధాకర్, జక్కుల రాజబాబు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూ విరాళం

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 25:**

సీతారాంపురం పంచాయితీ కార్యాలయానికి పక్కా భవనం లేకపోవడంతో ఫారెస్ట్ కు సంబంధించన ఓ గదిలో గ్రామ పంచాయతీ కార్యకలాపాలను అధికారులు నిర్వహిస్తున్నారు గ్రామపంచాయతీ కి పక్కా భవనం లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను చూసి చలించి గ్రామపంచాయతీ కార్యాలయానికి సపకా కృష్ణ తన సొంత స్థలాన్ని విరాళంగా ప్రకటించారు. గ్రామపంచాయతీ కార్యానికి తన సొంత స్థలాన్ని ఇచ్చిన సపకా కృష్ణ దాతృత్వానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. తన భూమికి సంబంధించిన దస్తావేజులను కార్యదర్శి సంధ్యారాణి సర్పంచ్



సపకా పిచ్చయ్య లకు అందజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు కందుల లక్ష్మణ్, ముక్కెర మల్లయ్య, కందుల వెంకన్న, బెల్లి బాబురావు, బచ్చలకూర నరసింహారావు, దొడ్డ రాంబాబు, బెల్లి రాము,బొల్లు నాగరాజు,బెల్లి సాంబశివరావు బొల్లు నగేష్,తదితరులు పాల్గొన్నారు




## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి

**- మణుగూరు మండలం అఖిలపక్ష పార్టీలు, పజాసంఘాల నాయకులు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:**



ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని, యుద్ధం కారణంతో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్మకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో మణుగూరు లోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆయిల్ నిక్షేపాలపై ఆధిపత్యం కోసం అమెరికా ప్రపంచ దేశాలపై దాడులు, యుద్ధాలు చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తూ, ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ, అంతర్జాతీయ న్యాయసూత్రాలను ఉల్లంఘించి, ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తుందన్నారు. జీవ రసాయనాలు ఉన్నాయనే పేరుతో ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ను ఉరి తీయించిందన్నారు. అదేవిధంగా వెనుజులా అధ్యక్షుడిని భార్యా సమేతంగా బంధించి అమెరికాలో జైల్లో పెట్టిందన్నారు. ఇప్పుడు ఏకపక్షంగా అమెరికా, ఇజ్రాయిల్ ఇరాన్ పై యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని, అతని కుటుంబాన్ని చంపి, ఆ దేశ పసిపిల్లలను చంపి యుద్ధాన్ని కొనసాగిస్తూ తీవ్ర నష్టం చేస్తుందన్నారు. ఈ యుద్ధం వలన ఆ దేశాల ప్రజలే కాకుండా, ప్రపంచ దేశాల ప్రజలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి, నిత్యవసర సరుకుల ధరలు పెరిగి మన దేశ ప్రజలు కూడా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. కావున యుద్ధాలను వ్యతిరేకించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 29 మీడియాతో ప్రెస్ మీట్ నిర్వహించాలని, వచ్చే నెల 4 న ర్యాలీ నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని తెలిపారు. యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆర్. మధుసూదన్ రెడ్డి (సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపందా), పి. నవీన్, జీవి (కాంగ్రెస్), ఏ.చంద్రారెడ్డి( సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ), పున్నం. బిక్షపతి (బిజెపి), గడ్డం. వెంకటేశ్వర్లు (సిపిఐ)పూర్ణచందర్ రావు(టిడిపి),మోహన్ రావు,(ఎం సి పి ఐ), ఎస్.డి నాజర్ పాషా (ఐ ఎఫ్ టి యు), మల్లెల. రామయ్య (టి యు సి ఐ), ఆదిలక్ష్మి ్మ. (పి ఓ డబ్ల్యు), జగ్గన్న (రైతు కూలీ సంఘం), ఎండీ. రఫీ (ముస్లిం మిల్లత్ కమిటీ), మహిళా సంఘం నాయకులు ప్రమీల, లక్ష్మీ ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి పండుగ సందర్భంగా భద్రాచలానికి ప్రత్యేక బస్సులు

**గాంధీచౌక్,ప్రభాతవార్త,మార్చి 25:**

రేపు జరుగే శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణం శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఖమ్మం డిపో నుంచి భద్రాచలానికి 30 ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. ఈ నెల 26 ,27 తేదీల్లో ఖమ్మం నుంచి భద్రాచలం వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని ఆయన వెల్లడించారు. 26వ తేదీ మధ్యాహ్నం నుంచి 27వ తేదీ అర్ధరాత్రి వరకు ఈ బస్సులు నిరంతరం రాకపోకలు సాగిస్తాయని పేర్కొన్నారు. అలాగే ఈ ప్రత్యేక సర్వీసుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ్మ పథకం కూడా వర్తిస్తుందని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# దమ్మపేటలో ఇజిఎస్ సామాజిక తనిఖీ చర్చావేదిక

## రూ.86,015ల రికవరీ

దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పనులపై సామాజ తనిఖీ బహిరంగ చర్చా వేదిక కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేక అధికారి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





డిఆర్డిఏ ఏడిడి ఎన్ రవి పాల్గొన్నారు. మండలంలో 31 గ్రామపంచాయతీలకు సంబంధించి తనకి బృందం వారు గుర్తించిన అంశాలను నిర్మాణంలో జరిగిన ఇబ్బందులు చర్చావేదికలో చదివి వినిపించారు. 2024!!25 సంవత్సరానికి సంబంధించి మండలంలో 31గ్రామ పంచాయతీలో జరిగిన 581 గాను కూలీల వేతనాలు, సామాగ్రి ఖర్చు కలిపి రూ.5,02, 27,084లు ఖర్చు చేసినట్లు గుర్తించారు. ప్రధానంగా కూలీలు ఆధార్ సమస్య వల్ల వేతనాలు నష్టపోయారని గుర్తించారు. కూలీల వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తున్నారని, నాటిన మొక్కలు 15!! చనిపోయాయని తెలిపారు. కూలీల దిద్దుల్లు, కొట్టి వేతల వలన నష్టపోయిన వేతనాలకు సంబంధించి టిఏ, ఎఫఎ, పంచాయతీ సెక్రెటరీల వద్దనుండి రూ8,015లు రికవరీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఏపీడి రమణ, విజయభాస్కర్ రెడ్డి, విజిలెన్స్ అధికారి సునీల్, అనూష, సుధాకర్ ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# చినజియర్ స్వామిని కలిసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:



హైదరాబాద్ పర్యటనలో ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం శ్రీ చినజియర్ స్వామిని కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని స్టాచ్యు ఆఫ్ ఈక్వాలిటీ వద్ద ప్రముఖ ఆధ్యాత్మిక గురువు అయిన చినజియర్ స్వామిని కలిసుకొని ఎమ్మెల్యే జారెమాట్లాడారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలనిమట్టి తోలకాలను అడ్డుకున్న గ్రామస్తులు

కారేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

పరిసర గ్రామాల్లో ప్రజలు దుమ్ము ధూళితో అనారోగ్యం పాలవుతున్నారని వాతావరణం కాలుష్యం జరుగుతుందని పచ్చని చెట్లు పడవేస్తున్నారని గ్రామస్తులు పర్యావరణ పరిరక్షణకు తూట్లు పొడుస్తున్నారని నిరసన తెలుపుతూ గుట్ట కింది గుంపు స్థానికులు టిప్పర్లను నిలుపుదల చేసి మట్టి తోలకాలను అడ్డుకున్నారు. సింగరేణి మండల పరిధిలోని గుట్ట కింద గింపు పరిధిలో ఆహార ధాన్యం గోదాము నిర్మాణం



కొరకు మట్టిని తవ్వుతూ పర్యావరణాన్ని పాడు చేస్తున్నారని స్థానికులతో కలిసి సర్పంచ్ వుండం రాఘవులు లారీలను అడ్డుకొని ఆందోళన చేపట్టారు. కాంట్రాక్టర్ గుట్టపై ఉన్న పచ్చని చెట్లను విధ్వంసం చేస్తున్నాడనీ ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరాయంగా మట్టి తోలకాల లారీల రాకపోకలతో పర్యావరణం కలుషితమై పంటలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. అడవులను గుట్టలను ధ్వంసం చేయడం మానేసి వాటిని మరింత విస్తరింప చేయాలి త!ప పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా హాని తలుపెట్టకూడదని అన్నారు. ఇకనైనా సదరు కాంట్రాక్టర్ గుట్ట పై మట్టిని తవ్వే పనులను వెంటనే నిరుపదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఈసం లక్ష్మీ మ్మ నరసు, ఉండం నవీన్, చేల అంజయ్య, ఈసం పాపయ్య, ఈసం సుధాకర్, కోటయ్య, రమేశ్, సోమయ్య, కుంజ రాములు, సంజీవరావు, వినోద్ పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. మండలంలోని గాంధీనగర్‌లో ఆళ్ళ నాగేశ్వరరావు అనే వద్దుదురోడ్డు దాటుతుండగా సత్తుపల్లి వైపు వెళ్తున్న కారు వేగంగా ఢీ కొట్టింది. దీంతో అతనికి గాయాలు కాగా 108 ద్వారా వైద్యశాలకు తరలించారు.

# పంచాయతీ వారపు సంత వేలంపాట చలివేంద్రం ఏర్పాటు

దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:

దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబుఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వారాంతపు సంత వేలంపాటలో దమ్మపేటకు చెందినమీసాల పాండు రంగారావు రూ. 1,61,000/ పాడి దక్కించుకున్నారు. పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గ్రామస్తులతో కలిసి సర్పంచ్, పాలకవర్గం సభ్యులుప్రారంభించారు. ఈ సందర్భంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభిం చాలి

ఏన్కూరు,మార్చి 25, ప్రభాతవార్త :

రబీ సీజన్లో పండిన మొక్కజొన్నలు కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంట నే మార్క్ ఫెడ్ కేంద్రాలు ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కా ర్యదర్శి బొంతు రాంబాబు.. సిపిఎం మండల కార్యదర్శి దొంతి బోయిన నాగే శ్వరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఏన్కూరు తహశీల్దార్ కార్యా లయంలో రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాల ని కోరుతూ.. వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు..నాగే శ్వరరావు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల్లో పైగా రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగింద అని మార్క్ ఫెడ్ మొక్కజొన్న కొను గోలు కేంద్రాలు ప్రారంభించడంతో మొక్కజొన్నలు క్వింటాకు 1600,1700 రూపాయలు మాత్రమే బహిరంగ మార్కెట్లో రైతులకు వస్తుంది అని..ప్రభు త్వం మద్దతు ధర క్వింటాలకు రూ ఇరవై నాలుగు వందల రూపాయలు ఉం దని మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతులకు మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శి భూక్య లక్ష్మా, తెలం గాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు నందూరి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్, తమ్మినేని వెంకటయ్య, శ్రీ




# పెన్షన్ తీసుకోవడం పెన్షనర్ల హక్కు

దమ్మపేట రూరల్ మార్చి 25 ప్రభాతవార్త :

పెన్షన్ తీసుకోవడం పెన్షనర్ల హక్కు అని టీఎన్జీ ఆర్ఈఏ దమ్మపేట మండల యూనిట్ రావెల్లి అజయ్ కుమార్ అన్నారు. విశ్రాంత ఉద్యోగుల




దేశవ్యాప్తంగా నిర్వహించే బ్లాక్ డే సందర్భంగా బుధవారం పెన్షనర్ల కు కోతపెట్టే విధానాలు ప్రభుత్వం మానుకోవాలని దమ్మపేట తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంత జీవనమే పెన్షనర్ల ఆశయమని పెన్షనర్లకు కోతపెట్టే విధానాలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని వ్యాలిడేషన్ యాక్టును రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ .సూర్యనారాయణ, ఎస్. సాంబయ్య, ఎం. మోషే, రామచంద్రరావు, చలికాని ప్రసాదరావు, ఎన్.అంజయ్య, కె.వీరభద్రం, జయశ్రీ, ఎస్.కె హైదర్, సదాశివరావు, వరాలమ్మ, లక్షి మ్మ, మారప్ప, ఎన్. కనకదుర్గ, రాములు, ఏం రాజు తదితరులు పాల్గొన్నారు.

# 27న రామకృష్ణాపురంలో శ్రీరామ నవమి స్వర్ణోత్సవ వేడుకలు

## ఏర్పాట్లను పూర్తి చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు

కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో సువర్చల సహిత అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో ఈ నెల 27న శ్రీరామనవమి



స్వర్ణోత్సవ వేడు కలను అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు బుధవారం తెలిపారు. లోక కళ్యా ణార్థం నిర్వహించే ఈ వేడుకల వివరాల ను వారు వెల్లడించారు. పంచామృత అభిషేకాలు శుక్రవారం ఉదయం 7 గంటల కు అభయ ఆంజనేయ స్వామికి భక్తిశ్రన్ధిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మ హోత్సవం 10 గంటలకు వేద మంత్రో చ్ఛారణల మధ్య, శాస్రోక్తంగా నిర్వహించ డం జరుగుతుందన్నారు. వేడుకల నిర్వహ ణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ స్వర్ణోత్సవ వేడుకలకు రామకృష్ణాపురం గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సీతా రాముల కళ్యాణాన్ని తిలకించి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కోరారు.

# జిల్లా అధికారులతో ఆదివాసీల ప్రత్యేక సమావేశం

## పట్టాలు కలిగి భూమిలేని వారికి భూమి చూపిస్తాం

## అధికారుల హామీతో దీక్ష విరమించిన ఆదివాసీలు

అశ్వారావుపేట రూరల్, మార్చి 25 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం కొత్తగూడెంలో మండలంలోని రామన్నగూడెం ఆదివాసీలతో జిల్లా అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బుధవారం జరిగిన సమావేశంలో రామన్నగూడెం గ్రామలో సర్వే నెంబర్లు:30,36,39 లలో సమస్య ఉన్న వారికి అందరికి కూడా పట్టాలు లేని వారి పట్టాలను మంజూరు చేయటం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. పట్టాలు



కలిగి భూమి లేని వారికి భూమిని చూపించటం జరుగుతుందని, మా తాత ముత్తతలు కాలం నుండి సాగులో ఉన్న వారికి కూడా పట్టాలు మంజూరు చేసి ఇవ్వటం జరుగుతుందన్నారు. గిరిజనేతరుల నుండి భూములను తీసుకున్న భూములకు కూడా పట్టాలను మంజూరు చేసి ఇవ్వటం జరుగుతుందన్నారు. సర్వే నెంబర్లులలో బై నెంబర్లు ఉన్న, బై నెంబర్లు లేకపోయిన కూడా వారికి కూడా భూములను చూపించటం జరుగుతుందని అన్నారు. ఈ సర్వే కూడా ఏప్రిల్ 1 నుండి సర్వే ను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సర్వే కూడా గ్రామసభ నిర్ణయం ప్రకారం జరగాలని, ప్రతి విషయం కూడా గ్రామసభ లో ప్రజలు ముందు పెట్టాలని నిర్ణయించారు. జిల్లా కలెక్టర్ హామీతో బుధవారం రామన్నగూడెం గ్రామ ఆదివాసీ ప్రజలు గత 10రోజులుగా చేస్తున్న ఆత్మ గౌరవ నిరవధిక నిరాహారదీక్ష ను విరమించారు.

## ఉపాధి పనికి వెళ్లిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అరెం రవి

### తాను పనిచేస్తూ కూలీలతో పనులు చేయించాడు....

*కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ రాష్ట్ర మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్



ఉపాధ్యక్షులు అరెం రవి బుధవారం ఉపాధి హామీ పథకం పనులలో పాల్గొన్నారు.స్థానిక భద్రయ్య కుంటలో నిర్వహిస్తున్న పనుల లో పాల్గొని తాను పనిచేస్తూ తోటి కూలీ లు కూడా పనులు నిర్వహించేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ఉపాధి పనులను పేదలు, కూలీలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.ఉపాధి పనులలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రవి పాలుపంచుకొని తోటి కూలీలు సైతం శరవేగంగా పనులు నిర్వహించేలా కృషి చేయడం విశేషం.

## శిక్షణను సద్వినియోగం చేసుకోండి

*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయితీ వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయితీ



అధికారి పి. రాంబాబు విజ్ఞప్తి చేశారు. గత రెండు రోజులనుండి గ్రామపంచాయితీ వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు ఏర్పాటుచేయగా బుధవారం డిపిఓ పాల్గొనిమాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయితీ అందజేస్తున్న నిధులను వార్డు సభ్యులు చిత్తశుద్ధితో అమలయ్యేలా చూసుకోవాల్సిన బాథ్యత ఉందని గుర్తు చేశారు. సాధారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పంచాయితీ పరిపాలనలో ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని చూరగొనాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ విజయలక్ష్మి, ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ఎన్‌యుఎంవి. కృష్ణారావు, పరశురాం పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి ఘనంగా ఏర్పాట్లు

*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో ఉన్న కోదండ రామాలయంలో శ్రీ రామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. సీతమ్మ వారిని పెళ్ళి కూతురుగా ముస్తాబు చేసే కార్యక్రమం, వడియాలు పెట్టుట, పవళింపు సేవ, ఆడపడచులకు గాజులు, పూలు పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ ఆధ్వర్యంలో చలువ పందిళ్ళు కూడా ఏర్పాటుచేస్తున్నారు. పూజారులు రఘురామ ప్రసాదా చార్యులు, కృష్ణచరణ్ చార్యులు, చైర్మన్ నర్వనేని లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.



## పరిశుభ్రతపై అవగాహనతోనే ఆరోగ్యం పదిలం..

### కొత్తకాచారంలో వైద్యశిబిరం విజయవంతం...

*కొణిజర్ల మార్చి 25 ప్రభాత వార్త :*

పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత యొక్క అవగాహనతోనే ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చునని వైద్యులు విజయభూషణ్ సూచించారు. స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్బిఐ సంజీవని స్వచ్ఛ భారత్ ప్రోగ్రామ్లో భాగంగా బుధవారం నాడు మండల పరిధిలో కొత్త కాచారం గ్రామంలో స్థానిక సర్పంచ్ తేళ్ళూరి స్రవంతి అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి,నిర్వహించడం జరిగింది.ఇందులో వైద్యులు,



విజయభూషణ్, హారిక లు పలువురు రోగులు, రోగ లక్షణాలు ఉన్న వారిని పరీక్షి ంచి, ఉచితంగా మందులు పంపిణీ చేసి, రోగాలకు గల ప్రధాన కారణాలను వివరించి,స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పాటించాలని గ్రామస్తులకు చెత్త బుట్టలు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత లోపించడం ద్వారానే అనారోగ్య సంబందమైన రోగాలకు ప్రధాన మూలకారణం అని.. ప్రతి వక్కరు కనీస అవగాహనతో శుభ్రతావశ్యకతనను గుర్తించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవటమే కాకుండా, ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛభారత్ ఆరోగ్య భారత్ లక్ష్యాన్ని సాదించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం సర్పంచ్ స్రవంతి మాట్లాడుతూ వైద్యులు సూచించిన ఆరోగ్య సూత్రాలను విధిగా పాటించి, ఆరోగ్య వంతమైన గ్రామాన్ని తీర్చిదిద్దడంలో కృషి చేయాలని కోరినారు. కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ నరేష్, ప్రియాంక, అర్పిత, నాగజ్యోతి, వీరబద్రం సర్పంచ్ తేళ్ళూరి స్రవంతి రాంబాబు ఉపసర్పంచ్ యాకాలకు శైలజ నాగరాజు,వార్డు సభ్యులు, పలువురు అనారోగ్య బాధితులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులన్ని సన్మానించిన సర్పంచ్ ప్రవీణ్ కుమార్,ఉప సర్పంచ్ నామా వెంకయ్య.

*ఏన్కూరు,మార్చి 25, ప్రభాతవార్త*

:మండల పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో గల ఎంపీపీ ఎస్ పాఠశాలలో ప్రభుత్వం విడుదల చేసిన ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఐదుగురు విద్యార్థులు పరీక్ష రాసి ఐదుగురు సీట్లు సాధించడంతో హర్షం వ్య క్తం చేస్తూ తూతకలింగన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్..ఉ ప సర్పంచ్ నామా వెంకయ్య పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులను సన్మానించారు.గత ఏడాది..ఈ సంవత్సర ము గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఫలితాలు సాధించటానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడియాల కిరణ్..శ్యామలను ప్ర త్యేకంగా అభినందించారు.ఈసందర్భంగా ప్రవీణ్ కుమార్..నామా వెంకయ్య మాట్లాడుతూ..పా ఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా కడియాల కిరణ్ వచ్చి న నాటి నుండి విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని. .విద్యా ర్థులలో క్రమ శిక్ష ణను పెంపొందించి అన్ని రంగాల్లో ముందుండేలా చేస్తున్నా రని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సింధు,విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## గిరిజన భవన్ కు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలి...

### తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్

*వైరా టౌన్ మార్చి 25 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన దాదాపు పది సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన గిరిజన భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నేడు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర నేత, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం , సంఘం నాయకులతో కలిసి అసంపూర్తిగా ఉన్న గిరిజన భవనాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. నిర్మాణం ప్రారంభించినప్పటికీ నిధుల కొరత, ప్రభుత్వ నిరక్ష ్యంల్ల కారణంగా పనులు మధ్యలోనే ఆగిపోయాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన భవన్ కు తగిన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం అధికారులు






సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని నిరసిస్తూ నల్ల రెబ్బెను కట్టి అసంపూర్తిగా ఉన్న గిరిజన భవన్ ను భూక్యా వీరభద్రం ప్రారంభించారు.గిరిజనుల కోసం నిర్మించాల్సిన ఈ భవనం పూర్తికాకపోవడం వల్ల ప్రాంతీయ గిరిజనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే తగిన నిధులు కేటాయించి, గిరిజన భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా భవనానికి తాగునీరు, విద్యుత్, వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముందుగా నల్ల రిబ్బెనులతో నిరసనగా రింగ్ రోడ్డు నుంచి గిరిజన భవన్ వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్ అధ్యక్షత వహించారు, జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన 10 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న గిరిజన భవన్ పట్టించుకోకుండా ఎమ్మెల్యేలు పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. గిరిజన ఎమ్మెల్యేలు అయి ఉండి కూడా గిరిజన భవన్ నిర్మాణం గురించి కృషి చేయకపోవడం శోచనీయమని నిరసించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి నిధులు సాధించి గిరిజన భవన్ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ పదో వార్డు సిపిఎం కౌన్సిలర్ కిన్నెర కృష్ణ నిరసన కార్యక్రమంలో పాల్గొని మద్దతు పలికారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా కృష్ణ నాయక్, కాచిరాజుగూడెం గ్రామ సర్పంచ్ మాలోత్ హరి నాయక్, బాదవత్ శ్రీనివాస్,బానోతు హరిచంద్, తేజావత్ సీతారాములు, ధరావత్ నరసింహారావు, అనిల్ ,యనమద్ది రామకృష్ణ, కారుకొండ బోసు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి పిహెచ్ సికి ఎస్బిఐ సీఎస్ఆర్ ఫర్నిచర్ వితరణ

*కారేపల్లి,మార్చి 24 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెండు లక్షల రూపాయలకు విలువచేసే ఫర్నిచర్ ను: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఫాన్ ఇండియా(ఎస్‌బిఐ) పీహెచ్సీఎస్ హైదరాబాద్ శాఖ విచారణగా బుధవారం అందజేశారు. .మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్షి ్మ స్థానిక ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ రవీంద్ర నాయక్ తో కలిసి మండల వైద్యాధికారి భూక్య సురేష్ నాయక్ కు ఎలక్ట్రానిక్ వాటర్ ఫిల్టర్, కుర్చీలు,టేబుల్,ఫీల్ చైర్స్ తదితర సామాగ్రిని అందజేశారుకార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బుధవారం విరాళంగా రూ.2లక్షల విలువైన ఫర్నిచర్ ను వితరణగా అందజేసినట్లు ఎస్బిఐ మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ ఎస్బిఐ సామాజిక బాధ్యతలో భాగంగా పలు రకాల ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజానీకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం అభినందనీయం అన్నారు.



# ఆంజనేయ స్వామిగుడి, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం..

**- హాజరై ప్రత్యేక పూజలు చేసిన డాక్టర్ మట్టా...**

**సత్తుపల్లి మార్చి 25 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణం హనుమాన్ నగర్ లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి గుడి పునః ప్రతిష్ట పూజా, బొడ్రాయి ప్రతిష్ట పూజ మహోత్సవాలు పండితులు వేదమంత్రాలుతో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గత కొన్ని రోజుల నుంచి ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామ ప్రముఖులు, ఆలయ కమిటీ,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ రిహానా



బేగం కమల్ పాషా, బొంతు సుమలత వేణు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు హాజరు కాగా వారికి సాదరంగా స్వాగతం పలకగా ప్రత్యేక పూజలు చేశారు. సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, దొడ్డ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు..

# 30న సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద సేవ్ సింగరేణి జాత, మహాధర్నా జయప్రదం చేయండి...

**- సేవ్ సింగరేణి పోరు జాతపై కొన్ని సంఘాలు విమర్శలు ఖండిస్తున్నాం...**

**- సత్తుపల్లి ఏఐటియుసి కార్యదర్శి సుధాకర్..**

**సత్తుపల్లి మార్చి 25 ప్రభాతవార్త:**

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఏర్పాటు చేసిన సేవ్ సింగరేణి పోరు జాత పై కొన్ని కార్మిక సంఘాలు విమర్శలు చేయడం సరైంది కాదని, సంఘీభావం తెలిపి కార్మికుల ఐక్యతను చాటాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం సత్తుపల్లి లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో లో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ఏఐటియుసి సేవ్ సింగరేణి పోరు జాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. కార్మికుల సమస్యల ను పరిష్కారం చేయకుండా యాజమాన్యం నిరక్ష్యం చేస్తుందనిరాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి రావాల్సిన 50 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా సంస్థ ను నిర్వీర్యం చేస్తుందని సుధాకర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి కి కొత్త గనులు ఇవ్వడం లేదని, దీని వల్ల ఉన్న బొగ్గు గనులు మూత పడె అవకాశం ఉందని , సంస్థ కు బకాయిలు వస్తెనే అన్ని కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయని సుధాకర్ తెలిపారు. సమస్యలు పరిష్కారం కావడం లేదనే ఏఐటియుసి సేవ్



సింగరేణి జాతా పోరాట కార్యక్రమం తీసుకుందనిఈ జాతా పై ఐఎన్టీయుసి, సిఐటియు, హెచ్ ఎం ఎస్ యూనియన్ లు కార్మిక వర్గాన్ని బలహీన పరిచే విధంగా, ఐక్యతను దెబ్బ తీసే విధంగా విమర్శలు చేయడాన్ని వారు ఖండించారు. కార్మిక వర్గ శ్రేయస్సు కోసం, సంస్థ పరిరక్షణ కోసం చేస్తున్న ఇట్టి జాతా కు సంఘీభావం తెలపకుండ కార్మిక వర్గాన్ని తప్పు దోవ పట్టించడమేనని వారు పేర్కొన్నారు. పోరు జాతా లో సింగరేణి కార్మికులకు చెందిన డిమాండ్ లు ఉన్నాయని, వాటి పరిష్కారానికి పోరాట కార్యక్రమం తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ జాతా ఈ నెల 28న సత్తుపల్లి చేరుకుంటుందని,ఉదయం, జేవియర్ ఓసి,సమంతా ప్రాజెక్ట్ , కిష్టారం ఓసి ల, నందు గేట్ మీటింగ్ కలవని, అదే రోజు సత్తుపల్లి టౌన్ లో బైక్ ర్యాలీ లో కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.అదేవిధంగా 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు వంట వార్పు, ముట్టడి కార్యక్రమం ఉంటుందని దీనిని కూడా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో దార బీమయ్య, సూర్య ప్రకాష్, భరణి, ఉపేంద్ర చారీ, బాల సుబ్రహ్మణ్యం, కంచె శ్రీను, బుగ్గ సుధాకర్, మధు కుమార్, వీర భద్రు, మహేష్, శ్రవణ్,రాజేష్, క్రాంతి కుమార్, కృష్ణ,నజర్, శంకర్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెదురు అమ్మకాల ద్వారా ఎఫ్,డి,సి,కి 7 కోట్ల17 లక్షలు ఆదాయం..

**- మూడు డివిజన్లో 11 లక్షల 40 వేల వెదురు వేలం...**

**- సత్తుపల్లి డిఎం చంద్రమోహన్...**

**సత్తుపల్లి మార్చి 25 ప్రభాతవార్త:**



అటవీ అభివృద్ధి కార్పొరేషన్ వెదురు అమ్మకాల ద్వారా 20 26 27 సంవత్సరానికి 7 కోట్ల17లక్షల 24 వేల625 రూపాయలు సంస్థకు ఆదాయం వచ్చినట్లు సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ జి చంద్రమోహన్ తెలిపారు. డివిజనల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం ప్రభాతవార్త కలవగా సత్తుపల్లి డిపోకు కొత్తగూడెం, పాల్వంచ, సత్తుపల్లి, డివిజనల్ నుండి వచ్చిన వెదురు బొంగుల అమ్మకాల వివరాలను వెల్లడించారు. పై మూడు డివిజన్లనుండి 2025 అక్టోబర్ నుండి 2026 మార్చి వరకు వేదురు బొంగుల కటింగ్ ద్వారా 13 లక్షల 28 వేల 933 బొంగులు డిపో కి చేరుకోగా, వీటిలో 11 లక్షల 40 వేల 328 బొంగులు వేలం పాట ద్వారా విక్రయించగా సంస్థకు7 కోట్ల 17 లక్షల 24 వేల 625రూపాయలుసంస్థకు ఆదాయం సమకూరినట్లు డిఎం చంద్రమోహన్ తెలిపారు. ఈ ఏడాది వేదురు బొంగు రేటు సరాసరి 62 రూపాయల 90 పైసలు ధర పలికింది. గత ఏడాది 33 లక్షల బొంగులు వేలం నిర్వహించగా కార్పొరేషన్ కు 12 కోట్లు ఆదాయం సమకూరింది. ప్రతి నెల టింబర్ డిపోలో7, 23, తారీకులలో నిర్వహించే వేలంపాటలకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యాపారస్తులు, రైతులు, రాజమండ్రి ,ఏలూరు, కర్నూలు,రావులపాలెం, హైదరాబాద్, కరీంనగర్, నిజాంబాద్, నంద్యాల,



తదితర పట్టణాల నుంచి వచ్చి ఈ వేలం పాటలలో పాల్గొని వేదురును కొనుగోలు చేస్తుంటారని డిఎం చంద్రమోహన్ తెలిపారు.

**- మూడు డివిజన్ల నుంచి వెదురు..**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, పాల్వంచ, కొత్తగూడెం, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డివిజన్ల నుంచి ప్రతి సంవత్సరం అక్టోబర్ నెల నుండి జూన్ వరకు టార్గెట్ ప్రకారం వెదురు కటింగ్ ద్వారా బొంగులను సత్తుపల్లి డిపో కి తరలించడం జరుగుతుంది. 202526 సంవత్సరానికి గాను సత్తుపల్లి డివిజన్ నుండి గండుగులపల్లి, బుగ్గపాడు, వేదాంతపురం ,కేసప్ప గూడెం, ప్లాంటేషన్ల నుంచి 3 లక్షల 95 వేల 65బొంగు రాగా, కొత్తగూడెం డివిజన్ నుంచి శ్రీరాంపురం ,నాగుపల్లి, గండుగులపల్లి, ప్లాంటేషన్ల నుండి 5 లక్షల 95 వేల,883 బొంగులు రాగా, పాల్వంచ డివిజన్ నుంచి గొల్లగూడెం, రామవరం, ప్లాంటేషన్లా నుండి 3 లక్షల 37 వేల,985 బొంగులు చొప్పున పై మూడు డివిజన్ల నుండి 13 లక్షల28, వేల,933 బొంగులు సత్తుపల్లి డిపో కి చేరుకున్నట్లు డి ఎం చంద్రమోహన్ తెలిపారు. ఇంకా పై డివిజన్ల నుంచి 3 లక్షల వరకు బొంగులు రావచ్చని ఆయన తెలిపారు.




# విద్యార్థికి కాకర్లపల్లి ఉపాధ్యాయుల చేయూత

**సత్తుపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**



బ్రెయిన్ ఫీవర్ కారణంగా కోమాలో ఉండి చికిత్స పొందుతున్న సత్తుపల్లి మండల పరిధిలోనీ కాకర్లపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గంప సాయి శ్రావణ్ కుమార్ ఇటీవల అస్వస్థతకు గురి కావడంతో వైద్య పరీక్షల్లో బ్రెయిన్ ఫీవర్ అని తేలింది. ప్రస్తుతం ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో కోమాలో ఉండి చికిత్స పొందుతున్నాడు. పాఠశాల ఉపాధ్యాయులు తమవంతుగా రూ. 15,000/ సాయి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పాఠశాలప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి నక్కారాజేశ్వరరావు బుధవారం పత్రికలకు తెలిపారు. తాపీ పని చేసుకునే తండ్రి సతీష్ ఖరీదైన వైద్యం చేయించలేని దీన స్థితిలో ఉన్నాడని తెలిసి చలించిపోయినఉపాధ్యాయులు వెంటేనే ఈ ఆర్థిక సహాయాన్ని చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, రమా కుమారి, సుదర్శనమ్మ, రమాదేవి, థెరిస్సా, మురళీ, జహీర్ పాషా, మాధవరావు, సుజాత,భాషావలి,రమేష్, చెన్నకేశవరెడ్డి, నూర్జహాన్, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ పోస్టర్ ఆవిష్కరణ

**- విజయవంతం చేయాలని పిలుపు**

**- ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోష్ కుమార్**

**కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త:**

మండల ఐక్య క్రైస్తవ సమైక్య, అసోషియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ ఆధ్వర్యంలో కల్లూరు నందు ఏప్రియల్ 4 న నిర్వహించనున్న రన్ ఫర్ జీసస్ పోస్టర్ ను బుధవారం ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోశ్ కుమార్ ఆవిష్కరించారు. టిజిఎం వర్షిప్ సెంటర్ నందు మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన సత్తుపల్లి నియోజకవర్గ క్రైస్తవ నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు సిలువ, మరణ, పునర్ధానములను ప్రకటించుట ఉద్దేశ్యమే రన్ ఫర్ జీసస్ అన్నారు. శనివారం ఏప్రిల్ 4వ తేదీన కల్లూరు ఎన్ఎస్పి క్రాస్ రోడ్ నుండి నూతన బస్టాండ్ వరకు ర్యాలీ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. క్రైస్తవులు, క్రైస్తవ నాయకులు, క్రైస్తవేతరులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, నియోజకవర్గ అధ్యక్షులు పిడి దాసు, నియోజకవర్గ కన్వీనర్ కెనడి రాజు, గౌరవ సలహాదారు టి సంజీవరావు, కల్లూరు మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్, పెనుబల్లి మండల అధ్యక్షులు కోట దేవదానం, వేంసూర్ మండల అధ్యక్షులు మోదుగు ఒనేసిమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, వైస్ ప్రెసిడెంట్ సుందర్ రాజు, జాన్ పరంజ్యోతి, ప్రధాన కార్యదర్శి రాయల తిమోతి, కోశాధికారి జీవన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కట్టా మహేష్, యెహోషువ పలువురు దైవ సేవకులు పాల్గొన్నారు.



# వార్డు సభ్యుల శిక్షణపై నీలినీడలు..!!

**వార్డు సభ్యులకు సరైన అవగాహన కల్పించని పంచాయతీ కార్యదర్శులు**

**అభాసు పాలవుతున్న ప్రభుత్వ లక్ష్యం**

**తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు**

**మండల అధికారుల పర్యవేక్షణ లోపం**

**సగం మంది కూడా హాజరుకాని వైనం**

**రెండవ విడత శిక్షణే ఇలా ఉంటే మూడవ విడతపై పలు అనుమానాలు.**

*. కూసుమంచి, మార్చి25 (ప్రభాతవార్త) :*

తెలంగాణలో కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం కూసుమంచి మండలంలో ఆశించిన స్థాయిలో సాగడం లేదు. మండల అధికారుల పర్యవేక్షణ లోపం, సభ్యుల గైర్హాజరీ కారణంగా ఈ శిక్షణ తరగతులు "అభాసుపాలు" అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు వార్డు సభ్యులకు సరైన అవగాహన కల్పించక పోవడంతోనే మండలపరిధిలోని గట్టుసింగారం రైతువేదికలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ముందుకు సాగడంలేదనేది వాస్తవం. గ్రామాలలో నివాసం ఉండి, ప్రతివిషయంలో వార్డు సభ్యులతో మమేకం అయి గ్రామాభివృద్ధికి పాటుపడాల్సి న పంచాయతీ కార్యదర్శులు వచ్చామా..వెళ్లామా...జీతం వచ్చిందా...అన్నట్లు వ్యవహరించడంవల్లనే ఈ పరిస్థితి దాపురించిందని మండలవ్యాప్తంగా చర్చమొదలైంది.

**ప్రభుత్వ లక్ష ్యం నెరవేరేనా..??**

పంచాయతీ నిధులు, గ్రామాభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం. అయితే సభ్యులకు పూర్తిస్థాయిలో పంచాయతీల కార్యదర్శులు అవగాహన కల్పించకపోవడంతో ఈ లక్ష ్యం నెరవేరడం లేదు. గ్రామంలోని వార్డు సభ్యులందరికీ పంచాయతీ రాజ్ చట్టంపట్ల అవగాహన ఉంటే స్వచ్ఛగ్రామాలుగా మారడానికి ఈ శిక్షణ ఎంతో దోహదం చేస్తుందనే సంకల్పంతో ప్రజాపాలన ప్రభుత్వం సర్పంచ్ లతో పాటు, వార్డు సభ్యులకు కూడా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామాలలో ఉండే వార్డు సభ్యుల పేర్లు ఎన్ రోల్ చేసి, వారు శిక్షణ పూర్తయితే ధ్రువీకరణ పత్రాలు కూడా అందిస్తుంది. ఇప్పటికే మొదటి విడత శిక్షణ పూర్తయిన వారికి అందజేయడం జరిగింది. కాగా బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి 114 మందికి 8మంది హాజరుకావడం విడ్డూరం.

**మండలఅధికారుల పర్యవేక్షణ శూన్యం..**

ఎంపీడీవో శిక్షణలో ఉండగా ప్రస్తుతం ఎంపీవోనే ఎంపీడీవోగా బాధ్యతలు చేపడుతున్నారు. మార్చినెల కావడంతో పలు గ్రామాలలో పంచాయతీ ఆధ్వర్యంలో నడిచే సంతలు, షాపింగ్ కాంప్లెక్స్ ల వేలం పాటలు ఉన్ననేపథ్యంలో ఎంపీవో శిక్షణ తరగతులపై ఆసక్తి చూపలేకపోవడం కూడా కారణంగా మారింది. అయినా ఎంపీవో తన మండలపరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు ప్రతి వార్డు సభ్యుడు క్లాసులకు తప్పక హాజరుకావాలని చెప్పినా కార్యదర్శులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి దాపురించింది.



# రైతుల పట్ల దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు

*నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల రుణాల రికవరీ విషయంలో దౌర్జన్యాలకు పాల్పడుతుందని నేలకొండపల్లి మండల బీజెపీ పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ తీవ్రంగా ఆరోపించారు. డీసీసీబీ అధికారుల రుణాల రికవరీ జప్తులను వెంటనే ఆపాలని కోరుతూ బుధవారం నేలకొండపల్లి మండల తహాశీల్దార్ కార్యాలయం వద్ద మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వంకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. అనంతరం, వివిధ



డిమాండ్లతో కూడిన వినతి పత్రంను మండల డిప్యూటీ తహాశీల్దార్ కనకం నరసింహారావుకు అందించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ రైతాంగం పట్ల బ్యాంకు అధికారులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. గేదెల రుణాల విషయంలో డీసీసీబీ అధికారులు ఇళ్ల వద్దకు వచ్చి జప్తులు చేస్తామని, నోటీసులు అందించి భయందోళనకు గురి చేస్తున్నారని ఆయఆరోపించారు. ఇచ్చిన రుణాలకు సబ్సిడీ ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. సబ్సిడీ ఇచ్చే వరకు జప్తులు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. డీసీసీబీ అధికారుల తీరు మారకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. సీజన్ ప్రారంభమైనప్పటికీ నేటి వరకు ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్నారు. గ్రామాలలో దళారులు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, కొండా హర్షవర్ధన్, కృష్ణారావు, కళ్యాణం నాగేశ్వరరావు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, తొగాటి నాగచారీ, కొదమగుళ్ల స్వామిదాసు, కొండా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లగూడెంలో వైభవంగా తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి కళ్యాణం

**భక్తిశ్రద్ధలతో అభిషేకాలు,పూజలు, మహా అన్నదానం**

*కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో బుధవారం శ్రీ లక్ష్మీ శ్రీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి కళ్యాణం ను అత్యం త భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత అభిషేకములు, హోమము, ధ్యానము, మ హా అన్నదానం నిర్వహించారు. అంగరంగ వైభవంగా కమిటీ సభ్యులు ఆయా కార్యక్ర మాలను నిర్వహించారు. పండుగ వాతావ రణం లో కోలాహాలంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పుచ్చకాయల కృష్ణ యాదవ్ దంపతులు, ఉత్స వ కమిటీ, ఆలయ కమిటీకి చెందిన సభ్యులు, భక్తులు, గ్రామస్తులు అధిక సం ఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించా రు. కళ్యాణోత్స వ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.





# డాక్టర్ రామమోహన్ రావుకు కందాళ పరామర్శ

*కూసుమంచి, మార్చి25 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల కేంద్రానికి చెందిన భవాని క్లినిక్ వైద్యులు డాక్టర్ వి. రామమోహన్ రావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి బుధవారం కూసుమంచిలోని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ప్రజలకు రామమోహన్ రావు అందిస్తున్న సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన త్వరగా పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా మారి మళ్లీ సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.






# ఆత్మీయ మిత్రున్ని కోల్పోయాం..

**వీరవెల్లి నాగేశ్వరరావు మరణం**

**పమ్లాజీ ఎమ్మెల్యేలు కందాళ,**

**సంన్రివాళులర్పిస్తూ భావోద్వేగానికి గురైన నేతలు**

*కూసుమంచి, మార్చి 25 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లానాయకుడు వీరవెల్లి నాగేశ్వరరావు అకాల మరణం కలచివేసిందని మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య విచారం



వ్యక్తం చేశారు. బుధవారం అర్ధరాత్రి నాగేశ్వరరావు మరణించినట్లు కుటుంబ సభ్యులద్వారా తెలుసుకున్న వారు కూసుమంచిలో నాగేశ్వరరావు ఇంటిలో ఉంచిన పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు నాగేశ్వరరావుతో ఉన్న అనుబంధం తలచుకుని భావోద్వేగానికి లోనయ్యారు. మంచి మిత్రున్ని కోల్పోయామని అన్నారు. నిబద్ధత ఉన్న నాయకుడు అని కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు కష్టకాలంలో ఉన్న కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

*నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:*

అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని తిరుమలాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ వెల్లడించారు. బుధవారం తిరుమలాపురం గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో హాజరు పట్టిక ప్రకారం చిన్నారులు ఉన్నారా లేదా అని క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించారు. చిన్నారులతో కలిసి కలిసి ఆయన మధ్యాహ్నం భోజనం చేశారు. టీచర్, ఆయాలకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల కోసం ప్రభుత్వం నిధులు పెంచాలని చెప్పారు. గర్భిణీలు, బాలింతలు కేంద్రం లో అందించే పౌష్టికాహారంను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. చిన్నారులు కేంద్రాలలో ఉన్నంత సేపు ఇంటి వద్ద ఉన్న వాతావరణం కల్పించాలన్నారు. మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. పౌష్టికాహారం కలిగిన ఆహారంను మాత్రమే అందించాలని చెప్పారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడ కేంద్రంకు వచ్చి అందుతున్న పౌష్టికాహారంను పరిశీలించాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులను చేర్పించేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.



# బందోబస్తుకు రెండువేల మంది పోలీసులు

**రామనవమి, పట్టాభిషేకం ఉత్సవాలకు గట్టి బందోబస్తు ఏర్పాట్లు**

**అందరు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలి**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలు**

**భద్రాచలం, మార్చి 25 ప్రభాతవార్త**



ఈ నెల 27వ తారీకున భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, మిథిలా స్టేడియంలో జరగనున్న రామనవమి, మరుసటి రోజు 28న జరగనున్న పట్టాభిషేకం ఉత్స వాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పటి ష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు. సుమారుగా 2000 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలియజేసారు. భక్తుల కొరకు పార్కింగ్ స్థలాలు, లడ్డూ కౌంటర్లు, సెక్టార్ల వివరాలను తెలియజేస్తూ జిల్లా పోలీసుల తరపున ప్రత్యేకంగా ఒక క్యూఆర్ కోడ్ ను, అదేవిదంగా ఆన్లైన్ లింకు ను రూపొందించడం జరిగిందని తెలిపారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.

## భూ సర్వే పేరుతో అక్రమ తవ్వకాలు

# ఆదివాసి రైతుల్లో ఆందోళన

**తమకు సమాచారం ఇవ్వకుండానే పనులు చేయడంపై గిరిజనుల ఆగ్రహం**

**పనులు నిలుపుదల చేసి మాకు న్యాయం చేయాలి**

**తహశీల్దార్ కు వినతి**

**చంద్రుగొండ, ప్రభాతవార్త**





సీతారామ ప్రాజెక్టు లింకు కాల్వల కోసం భూ సేకరణ చేయకుండానే భూ సర్వే పేరుతో అక్రమ తవ్వకాలు చేపడుతున్నారని గిరిజన ఆదివాసి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామ శివారు నుండి సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ కాలువ ప్రవహిస్తుంది. ఈ కాలువ నుంచి ఉపక కాలువల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వే నిర్వహిస్తుంది. అందులో భాగంగా బెండలపాడు గ్రామంలో భూ సర్వే నిర్వహిస్తున్న అధికారులు రైతుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా భారీ కంధకం తోవ్వడంతో గిరిజన రైతులు సర్వే చేస్తున్న అధికారులను మా అనుమతి లేకుండా ఎలా తవ్వకాలు చేస్తారని ప్రశ్నించారు. ఇది అందరీ అంగీకారం మేరకే పనులు చేపడుతున్నామని మా పనులకు అడ్డు రావద్దని చెప్పడంతో గిరిజనుల్లో ఆందోళన మరింతగా పెరిగింది. ఇదెక్కడి న్యాయం మేము ఎప్పుడూ మీకు అంగీకారం తెలపలేదుగా అని చెప్పామని వారు దానికి బదులుగా మీరు మాతో ఫోటో దిగారుగా అదే అంగీకారం అని చెప్పి పనులు చేస్తున్నారన్నారు. గతంలో సర్వే కోసం వచ్చిన అధికారులు మేము పొలంలో పని చేస్తుండగా మమ్మలను పిలిచి ఫోటో దిగారని. ఇప్పుడు అదే అంగీకారమని చెప్పడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా గిరిజనులు మైన మేము మా తాత ముత్తాతల నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని ఇప్పుడు మాతో పాటు రేపు మా పిల్లలు కూడా ఇదే జీవనాధారం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. గతంలో కూడా పెద్ద కాలువ నిర్మాణంలో తమ భూములు కోల్పోయామని. ఇప్పుడు కూడా తమ భూములు ఇచ్చి మేము ఎక్కడికి పోవాలని ప్రశ్నిస్తున్నారు.? పోనీ మా గ్రామానికి ఏమైనా ఉపయోగపడుతుందనుకుంటే మా గ్రామానికి చుక్క నీరు రావడంలేదని అయినా కూడా మేము మా భూములను ఎందుకు ఇవ్వాలని సూటిగా ప్రశ్నిస్తున్నారు. అలాగే గ్రామంలో ఎలాంటి గ్రామసభలు నిర్వహించకుండా, ఎలాంటి భూ పరిహారం ఇవ్వకుండా, పనులు మొదలు పెట్టడంతో ఆందోళన చెందిన గిరిజనులు బుధ వారం చంద్రుగొండ రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ని కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. తమకు ఉపయోగం లేని ఈ కాలువలు తమకు వద్దని, మా పొలాల్లో ఎలాంటి తవ్వకాలు చేపట్టవద్దని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తోలెం విజయ్ కుమార్, పోడియం నరసింహారావు తోలేం అలివేలు, పోడియం లింగయ్య, రాయల సాయిబాబు పాల్గొన్నారు.

**ఇదే విషయంపై తహశీల్దార్ బి సంధ్యారాణిని వివరణ కోరగా....**

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాలువలకు సంబంధించిన భూసర్వే జరుగుతుంది. కాలువలకు ఎంత భూమి అవసరం అనే విషయంపై సర్వే జరుగుతుంది. ఇప్పటివరకు ఎలాంటి తొవ్వకాలు జరగడం లేదు. భూ సర్వే పూర్తయిన తర్వాత గ్రామసభలు నిర్వహించి రైతుల అంగీకారం మేరకు పనులు చేపడతామన్నారు. రైతులు ఇచ్చిన దరఖాస్తు మేరకు అధికారులతో వెళ్లి పరిశీలిస్తాం... ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సర్వేకు రైతులందరూ సహకరించాలని కోరారు.



## ఎంపీడీవో కార్యాలయం ఎదుట కాంట్రాక్టర్ నిరసన

**అశ్వాపురం,ప్రభాతవార్త,మార్చి 25**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం ఓ కాంట్రాక్టర్ అతని కుటుంబ సభ్యులతో కలసి తనకు ఇవ్వాల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలని కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశాడు. వివరాల్లోకెళితే మల్లెల మడుగు గ్రామానికి చెందిన జాలే శ్రీనివాస్ రెడ్డి గత కొన్ని సంవత్సరాల క్రితం మండలంలోని గొల్లగూడెం, ఎలకలగూడెం, మనుబోతులపాడు అనే మూడు పంచాయతీలలో (ఆర్డబ్ల్యూఎస్) రూరల్ వాటర్ సప్లై శానిటేషన్ పనులను నిర్వహించాడు. అయితే ఆ పనులు పూర్తయినప్పటికీ ఆ పంచాయతీల నుండి ఆయనకు కొంత సొమ్ము రావాల్సి ఉంది. ఎన్నిసార్లు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, ఉపసర్పంచులను ఆయనకు రావలసిన బిల్లులకు సంబంధించి బిల్లులు చేయమని పదేపదే అడిగిన ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆ కాంట్రాక్టు పనులు చేసేందుకు చేసిన అప్పులు కట్టలేక ఇంట్లో గడవక తన పరిస్థితి ధీనస్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశాడు. చేసేదేమీ లేక తనకు రావలసిన డబ్బులు ఇప్పించండి మహాప్రభో అంటూ ఎంపీడీవో కార్యాలయం ముందు పడుకొని నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు. కార్యదర్శులు అందర్నీ పిలిపించాలని పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని కోరానని ఎంపీడీవో ముత్యాలరావు తెలిపారు. కాంట్రాక్టర్కు బిల్లులు రావాల్సి ఉంటే పంచాయితీలోని నిధులను బట్టి బిల్లులు చేస్తామన్నారు.

## జేవిఆర్ రైల్వేసైడింగ్ తనిఖీ చేసిన డిఆర్ఎం

**సత్తుపల్లి మార్చి 25 ప్రభాతవార్త**



సత్తుపల్లి సింగరేణి ఏరియా లోని జేవిఆర్ఓసి, కిష్టారం ఓసి లో,ఉత్పత్తి అవుతున్న బొగ్గును జేవియర్ బవన్న పాలెం రైల్వే సైడింగ్ ద్వారా రుద్రంపూర్ కు రవాణా అవుతున్న రైల్వే లైన్ ను డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డాక్టర్ ఆర్ గోపాల్ కృష్ణన్, బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిష్టారం సమీపంలోని జేవిఆర్ సీహెచ్పీకి ప్రత్యేక భోగిలో సికింద్రాబాద్ నుంచి వచ్చిన డిఆర్ఎం డాక్టర్ ఆర్ గోపాల్ కృష్ణన్ కు సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం సింగరేణి జిఎం శ్రీనివాస్ తో కలిసి డిఆర్ఎం గోపాల్ కృష్ణన్ జె.వి.ఆర్ భవన్ పాలెం స్టేషన్ సైడింగ్, సిగ్నలింగ్, ట్రాఫిక్ సిస్టం, రైల్వే క్రూకు,ఏర్పాటు చేసిన రన్నింగ్ రూమ్ లోని వసతులను స్వయంగా పరిశీలించారు. అనంతరం జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో రైల్వే ,సింగరేణి, అధికారులతో వివిధ రైల్వే రవాణాకు సంబంధించిన సమస్యలపై డివిజనల్ రైల్వే మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డాక్టర్ఆర్ గోపాల్ కృష్ణన్ చర్చించి సలహాలు సూచనలను అందించారు. ఏడాదిలో తనిఖీల్లో భాగంగా జె.వి.ఆర్ భవన పాలెం రైల్వే స్టేషన్ ను డిఆర్ఎం డాక్టర్ గోపాల్ కృష్ణన్, తన బృందంతో ప్రత్యేక భోగిలో వచ్చి బొగ్గు రవాణా తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ రైల్వే మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్, సీనియర్ డీసీఎం, సీనియర్ డివోఎం, సింగరేణి అధికారులు ఎస్ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్, జే వి ఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, డిప్యూటీ జి ఎం, జె వి ఆర్, సి హెచ్ పి, కే సోమశేఖర రావు, ఎస్సీ సివిల్ ఏ రవికుమార్, సిహెచ్ పి అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు తో సంబంధం లేకుండా ఇందిరమ్మ జీవన కుటుంబ భీమా అమలు చేయాలి.

## సీతారామ ప్రాజెక్టుకు 9000 కోట్ల రూపాయలు కేటాయింపులు పెంచాలి

### .తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ.

ఏన్కూరు,మార్చి25, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా బడ్జెట్లో ప్రతిపాదించిన ఇందిరమ్మ జీవన కుటు ంబ భీమా పథకం రేషన్ కార్డు తో సంబంధం లేకుండా అమలు చేయాలని.. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు..జిల్లా ఉపాధ్య క్షులు దుగ్గి కృష్ణ కోరారు.మండల కేంద్రమైన ఏన్కూరు ప్రజా సంఘాల కార్యా లయంలో తెలంగాణ రైతు సంఘం..వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ పై అవగాహన సదస్సు రైతు సంఘం మండల అధ్యక్షులు నండూరి శ్రీ నివాసరావు అధ్యక్షన నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సం ఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు..ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడు తూ..ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల భూములకు..సాగునీరు అం దించే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన 9000 కోట్ల రూపా యలు కేటాయింపులు పెంచాలని వారు అన్నారు.శాసన సభలో ప్రవేశ పెట్టి న బడ్జెట్ రైతులను.. పేద ప్రజలను మభ్య పెట్టేందుకు కసరత్తు చేసినట్లు ఉం దని వారు అన్నారు.గత సంవత్సరం బడ్జెట్ తో పోల్చినప్పుడు సుమారు 40 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ పెరిగిందని అందుకు తగిన విధంగా వ్యవ సాయ రంగానికి విద్య వైద్య రంగాలకు కేటాయింపులు పెరగలేదని వారు అ న్నారు.వ్యవసాయ రంగానికి 1300 కోట్ల రూపాయల కోత పెట్టారని అన్నా రు బడ్జెట్ ను పరిశీలిస్తే అర్థమవుతుందని వారు అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన గ్రాంట్స్ గత బడ్జెట్లో 22 వేల కోట్లుగా అంచనా వేసి 11 వే ల కోట్ల రూపాయలు మాత్రమే తెలంగాణ ప్రభుత్వానికి చేరాయని మరి ఈ బడ్జెట్ లో కూడా కేంద్ర గ్రాండ్లపై అతి అంచనా ఉందని అన్నారు.వాస్తవ ఆర్థిక పరిస్థితికి తగిన విధంగా బడ్జెట్ ని రూపొందించి ప్రజలకు మేలు చేసే ప్రయ త్నం చేయాలి కానీ సంఖ్యల్లో కేటాయింపులు పెంచి ఖర్చుల్లో కోత పెట్టడం స రికాదన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల భూములకు సా గునీరు అందించే సీతారామ ప్రాజెక్టు ఈ బడ్జెట్లో 336 కోట్ల రూపాయలు మా త్రమే కేటాయించారని సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు మరో తొమ్మిది వే ల కోట్ల రూపాయలు అంచనా వేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానికి తగిన వి ధంగా కేటాయింపులు చేయలేదని..తక్కువ నిధులు ఉద్యోగస్తులు జీతాలు తీసిన కాలువల మరమ్మత్తులు కరెంటు బిల్లులకు మాత్రమే సరిపోతాయ న్నారు.2026 ఆగస్టు 15 నాటికి సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తామని వైరా ని యోజకవర్గ రైతు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించార ని అందుకు తగిన విధంగాసీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయించాలని అందుకు బడ్జెట్ ను సవరించాలని వారు డిమాండ్ చేశారు.కౌలు రైతులు..నిరుపేదలకు ఇందిరమ్మ భరోసా అందించే అందుకు అవసరమైన నిధులు కేటాయింపులు చేయలేదన్నారు.ఈ కార్యక్ర మంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు దొంతి బో యిన నాగేశ్వరావు,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య లక్ష్మా,రైతు సంఘం మండల నాయకులు తమ్మినేని వెంకటయ్య,వ్యవసాయ కార్మిక సం ఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్, రేపల్లెవాడ మాజీ సర్పంచ్ బండ్ల చి న్న జోగయ్య,రావి వెంకట్,శ్రీనివాసరావు,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొ న్నారు.



## బాధిత కుటుంబాలకు పార్టీ అంమహిళా ఉద్యమాల్లో సుభద్ర కీలక పాత్ర

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న

కారేపల్లి: మార్చి 25 ప్రభాతవార్త

బాధిత కుటుంబాలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని మహిళా ఉద్యమంలో సుభద్ర కీలకపాత్ర వహించిందని ఆమె ఆశయాలు నేటి ఉద్యమాలకు మార్గదర్శకంగా ఉంటాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు.సింగరేణి మండలంలోని జైత్రం తండా, తవిసిబోడు,పాటిమీద గుంపు,విశ్వనాథపల్లి గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలు, అనారోగ్యానికి గురైన వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు.జైత్రం తండా గ్రామంలో గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు పిప్పల్ల సుభద్ర ఇటీవల మరణించడంతో దశదినకర్మలకు హాజరై నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ పోడు భూములు, కూలి, మహిళా పోరాటాల్లో కీలక పాత్ర పోషించిన పిప్పళ్ళ సుభద్ర జీవితం ఎంతో ఆదర్శమని కొనియాడారు. మహిళా ఉద్యమాల్లో మహిళలను కూడగట్టి చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని స్వయంగా సుభద్ర ఉద్యమాలలో పాల్గొనడమే కాకుండా పార్టీ సీనియర్ నాయకులు పిప్పళ్ళ కృష్ణ కు ఉద్యమ సహకారం అందించారని పేర్కొన్నారు. జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించిన సుభద్ర బతుకు ధన్యమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అమెరికన్ సామ్రాజ్యవాదంతో చెలరేగుతున్న యుద్ధాలు అవి ప్రజలపై చూపుతున్న ప్రభావాలు మించి ప్రజలను కాపాడటానికి, చైతన్య పరచే ఆవశ్యకత ఎంతో ఉన్నప్పటికీ సుభద్ర లేని లోటు తీర్చలేనిదని సుభద్ర స్ఫూర్తితో కుటుంబము ప్రజలు చైతన్యంతో పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. తవిసి బోడులో ఇటీవల మరణించిన పార్టీ సీనియర్ నాయకులు రేమల బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విశ్వనాథ పల్లి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు వడ్డే అజయ్ బాబు, పాటి మీద గుంపు గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు సూరబాక ధనమ్మ, పార్టీ సభ్యులు గుగులోతు మోత గుండె ఆపరేషన్ జరగడంతో పరామర్శించారు. ఈ పర్యటనలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ,కొండబోయిన నాగేశ్వరరావు, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య,రేమల్ల వీరస్వామి, రేమల్ల బాబు, బానోత్ కిషన్, నునవత్ వెంకన్న, రవి, ధరావత్ విజయ్, పిప్పల కృష్ణ, పిప్పల రణదీవే, సురభాక సరవయ్య పాల్గొన్నారు



## గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉషోదయ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం

ఏన్కూరు, మార్చి 25, ప్రభాతవార్త :

ప్రభుత్వం విడుదల చేసిన ఐదోవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రమైన ఏన్కూరులోని ఉషోదయ పాఠశాలకు చెందిన విద్యార్థు లు 66 మందికి గాను..64 మంది సీట్లు సాధించి ప్రభంజనం సృష్టించారు.వీ రిలో ఏన్కూ రులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాలలో 27 మంది విద్యార్థులు సీట్లు సాధించగా..వైరా బాలికల గురుకుల పాఠశాలలో 25 మంది సీట్లు సాధించారు.మిగిలిన 11మంది జిల్లాలోని వివిధ పాఠశాల ల్లో సీట్లు పొందారు.దీంతో పాఠశాల డైరెక్టర్ కడియాల సత్యనారాయణ..రా ధిక..ప్రిన్సిపాల్ కే. వెంకటేశ్వరరావు..మండల వ్యవసాయ శాఖ అధికారి(ఏ వో) నరసింహారావు ఉపాధ్యాయులు అందరూ కలిసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి సన్మానిం చారు.ఈ పాఠశాలలో గత 20 సంవత్స రాలుగా ఎం తోమంది విద్యార్థులను గురుకుల..నవోదయ తోపాటు సైనిక ప్రవేశ పరీక్ష ఫ లితాల్లో అర్హత సాధించడానికి కృషి చేస్తున్న కడియాల సత్యనారాయణ.. రాధిక తో పాటు..పాఠశాల ఉపాధ్యాయులను..గ్రామస్తులు,విద్యార్థులు త ల్లిదండ్రులు అభినందించారు.



## డి ఆర్ ఎం ను కలవాలని బాధితులు పడిగాపులు

### కారేపల్లి రైల్వే స్టేషన్లో ఆగకుండానే వెళ్లిన డిఆర్ఎంనిరాశ నిస్పృహాలకు గురైన బాధిత కుటుంబాలు

కారేపల్లి మార్చి 25 ప్రభాతవార్త

ప్రతినిధి డోర్నకల్ భద్రాచలం డబ్లింగ్ పనులకు సంబంధించి ఇండ్లు భూములు కోల్పోతున్న బాధితులు డిఆర్ఎం ను కలవాలని బుధవారం మధ్యాహ్నం నుండి కారేపల్లి రైల్వే స్టేషన్ వద్ద పడిగాపులు పడ్డారు. రెండు నిమిషాలు ఆగితే తమ వినతి పత్రాన్ని రైల్వే అధికారి సిద్ధమని బాధితులు నిర్ణయించుకుంటే డి ఆర్ ఎం స్టేషన్లో ఆగకుండా వెళ్ళిపోవడంతో నిరాశ నిస్పృహలకు గురయ్యారు. వివరాల్లోకి వెళితేరైల్వే డబ్లింగ్ ట్రాక్ క్రింద సింగరేణి గ్రామం(కారేపల్లి రైల్వే స్టేషన్) పరిధిలో సుమారు 80 మందికి చెందిన సాగు భూములు, ఇండ్ల స్థలాలు, ఇళ్లు పోతున్నాయి. భూములు కొల్పోతున్న నిర్వాసితులమైన మాకు ప్రభుత్వం సూచించిన విధంగా నామ మాత్రం పరిహారంతో భూములు తీసుకోవాలని రెవిన్యూ అధికారులు



సూచనప్రాయంగా ప్రకటించారు. ఇది ఎంత మాత్రం సహేతుకంకాదని తమరికి విన్నవించుకుంటున్నాము. సింగరేణి రెవిన్యూ గ్రామ పరిధిలో ఎకరా భూమి సుమారు. రూ.70 లక్షలు పైబడి కొనుగోలు, అమ్మకాలు సాగుతున్నాయి. ఇంటి స్థలాలు గజం కనీస ధర రూ.20 వేలు పలుకుతుంది.రైల్వే డబ్లింగ్ ట్రాక్ నిర్వాసితులమైన మేము అందరం పేదవారమే. మాకు ఈ భూమి పోతే వేరే ప్రాంతంలో కొనుగోలు చేయాలంటే మా స్థాయికి మించినది. దీంతో మా జీవనోపాధి కోల్పోనున్నాము. ఇండ్లు సైతం ఖాళీ చేసి వేరే ప్రాంతంలో స్థలాలు కొనుగోలు చేసి కట్టుకోవాలన్న మాకు అంత స్థోమత లేకుండా ఉంది. భూ భారతి రెవిన్యూ రికార్డుల ప్రకారం మార్కెట్ వ్యాల్యూ చూసినా కారేపల్లికి చెందిన భవనాసి గణేష్ సర్వే నెంబర్ 200/2/1/1 లో రూ.9148000గా నమోదయింది. గుండెబోయిన కోటేశ్వరరావుకు చెందిన సర్వేనెంబర్ 77/2 లో రూ.1125000 గా ఉంది. ముండ్ల సుధాకర్ సర్వేనెంబర్ 52అ/6 లో రూ.1125000 గా భూభారతి లో మార్కెట్ వ్యాల్యూ నమోదయివున్నది. ఈ ముగ్గురు రైతుల పేర్లు కూడా భూసేకరణ ఫైనల్ గెజిట్ జాబితాలో ఉన్నాయి కాబట్టి ఈ మార్కెట్ వ్యాల్యూ లను పరిగణలోకి తీసుకొనేవిధంగా పరిశీలన జరిపించాలి.. దయామయులైన తమరు మా సింగరేణి (కారేపల్లి) గ్రామ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా నిర్వాసితులకు ఇచ్చే పరిహారంను సాగు భూమి ఎకరాకు రూ.90 లక్షలు, ఇండ్ల స్థలాలు గజం కు రూ.20వేలు ఇప్పించి పేదలకు న్యాయం చేయగలరు. కారేపల్లి క్యాబిన్ సమీపంలో 70 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన రైల్వే గేట్ ను మూసి వేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరుతున్నాము. ఈ రైల్వే గేట్ మూడు వందల మంది రైతులకు పొలాలకు వెళ్లేందుకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ఆ గేట్ మూసివేస్తే రైతుల రాకపోకలకు ప్రత్యామ్నాయం లేదు. కావున ఆ రైల్వే గేట్ ను అదే స్థానంలో ఉందాలని బాధితులు రైల్వే జిల్లా అధికారులను కోరుతున్నారు.

## కెప్టెన్ బంజర లో నర్సరీని పరిశీలించి సర్పంచ్ అచ్చమ్మ

కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నర్స రీని సర్పంచ్ అరెం అచ్చమ్మ బుధవారం పరిశీలించారు.ఎన్ఆర్ఇజిఎస్ నర్స రీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నర్స రీలో మొక్కల పెరుగుదల,మొక్కలకు అందిస్తు న్న నీటి ప్రక్రియ, మొక్కల పెంపకం,సంర క్షణ కు తీసుకుంటున్న చర్యల వివరాల ను పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్, ఫీల్డ్ అసిస్టెంట్ మూతి శ్రీను, కూలీలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు.పలు సలహాలు సూచనలు కూడా చేశా రు.నర్స రీ నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణ, లక్ష్యసాధనలో పంచాయతీని ఆదర్శంగా నిలవాలని కోరారు.

